


ఆర్టీసీలో ఏం జరుగుతుంది?

అనుక్షణం ప్రజల పక్షం

RNI NO: TELTEL/2023/87607

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక..

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
J V NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

సంపుటి - 2 సంచిక -25 ఆదివారం 23 మార్చి 2025 ఎడిటర్ : బిర్రు కరుణాకర్ పేజిలు -8 వెల - 5/- 01

Published From Warangal : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts




# దక్షిణాది రాష్ట్రాలకు పెనుముప్పు

## అఖిలపక్ష భేటీలో తమిళనాడు సీఎం స్టాలిన్

### డీలిమిటేషన్‌కు తాము వ్యతిరేకం కాదు
### దక్షిణాదికి అన్యాయం చేయొద్దు

- అలా చేస్తే లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గుతుంది
- అక్కడ మన వాణి వినిపించడం కష్టం
- ప్రజామోదం లేని నిర్ణయాలు జరుగుతాయి
- విద్యార్థులకు అవకాశాలు దక్కకుండా పోతాయి
- రైతులకు గిట్టుబాటు ధర రాదు
- నిధుల కోసమూ పోరాటం చేయాల్సిందే
- ప్రజాస్వామ్యంలో ప్రజలకు అధికారం ఉండదు
- అఖిలపక్ష భేటీలో తమిళనాడు సీఎం స్టాలిన్
- సమావేశానికి హాజరైన పినరయి విజయన్,
- రేవంత్, కేటీర్, భగవంత్‌మాన్, డీకే శివకుమార్
- అన్ని పార్టీల అభిప్రాయాలు సేకరించిన స్టాలిన్
- కేంద్రానికి నివేదిక అందిస్తామని వెల్లడి




బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలను అణచివేయాలని చూస్తోందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు. తాజాగా డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా సమాధి చేసేందుకు రెడీ అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హోటల్‌లో డీఎంకే పార్టీ ఏర్పాటు చేసిన సదస్సులో దక్షిణాది రాష్ట్రాల సీఎంలతో పాటు ఉత్తరాది నేతలు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ భేటీకి తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ మల్లు రవి, బీఆర్ఎస్ నుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీ వినోద్ కుమార్ హాజరయ్యారు. పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మన్, కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు వచ్చారు.

# హిందీరచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

## తొలిసారి ఛత్తీస్‌ఘడ్ రచయితకు అవార్డు



న్యూఢిల్లీ,మార్చి22(జర్నలిస్ట్ వార్త): :ప్రముఖ హిందీ రచయిత వినోద్ కుమార్ శుక్లాకు శనివారం భారతదేశపు అత్యున్నత సాహిత్య గౌరవం జ్ఞానపీఠ్ అవార్డుకు ఎంపికయ్యారు. 59వ జ్ఞానపీఠ్ అవార్డు శుక్లాని వరించింది. ఛత్తీస్‌గఢ్ నుంచి తొలిసారిగా ఈ అవార్డునను అందుకున్న వ్యక్తిగా నిలిచారు. మిగతాది 2లో...

## జనాభా ఆధారిత పునర్విభజనను

# వ్యతిరేకిస్తున్నాం




**పన్నుల రూపంలో భారీగా చెల్లిస్తున్నప్పటికీ తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నాం: రేవంత్ రెడ్డి**

**పారదర్శకంగా లేని ఈ విధానంపై బీజేపీని కట్టడి చేయాల్సిన అవసరం ఉందన్న సీఎం**

**ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యాన్ని అంగీకరించబోమన్న ముఖ్యమంత్రి**

చెన్నై,మార్చి22(జర్నలిస్ట్ వార్త): పన్నుల రూపంలో కేంద్ర ప్రభుత్వానికి భారీగా చెల్లిస్తున్నప్పటికీ తక్కువ మొత్తంలో తిరిగి పొందుతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్రం ప్రతిపాదించిన లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను వ్యతిరేకిస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. మిగతాది 2లో...

# అమెరికా చట్టాలకు కట్టుబడి ఉండండి

## విద్యార్థులకు భారత ప్రభుత్వం సూచన



న్యూఢిల్లీ,మార్చి22(జర్నలిస్ట్ వార్త): రెండోసారి అమెరికా అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన డొనాల్డ్ ట్రంప్ అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న విషయం తెలిసిందే. ఎలాంటి అనుమానాలు వచ్చినా దేశం నుంచి బహిష్కరిస్తున్నారు. మిగతాది 2లో...

# ఒంటరిగానే మళ్లీ అధికారంలోకి

**తెలంగాణలో మళ్లీ అధికారం బిఆర్ఎస్‌దే**

**ఒంటరిగానే పోటీ చేసి గెలుస్తాం**

**ఎపిలో కూటమి వల్లనే బాబు విజయం**

**కోరుకంటి చందర్ బృందంతో కెసిఆర్**



గజ్వేల్,మార్చి22(జర్నలిస్ట్ వార్త): రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు . 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మ సాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. శనివారం మధ్యాహ్నం ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. మిగతాది 2లో...

# నెలాఖరులోగా ఐదెకరాల వరకు రైతు భరోసా

**అసెంబ్లీలో ప్రకటించిన మంత్రితుమ్మల**

**రూ.2లక్షలకు మించిఉన్న రుణాలను మాఫీ చేయలేదనినిరసిస్తూ బిఆర్ఎస్ నేతల వాకౌట్**

**అసెంబ్లీ సాక్షిగా రుణమాఫీపైచేతులెత్తేసిన సర్కార్ : హరీశ్**

హైదరాబాద్:మార్చి22(జర్నలిస్ట్ వార్త): ఐదెకరాల వరకు రైతు భరోసాను ఈ నెలాఖరులోగా వారి ఖాతాల్లో జమ చేయనున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి తు మ్మల నాగేశ్వరరావు శాసనసభలో శనివారం రాత్రి ప్రకటించారు. ఇప్పటివరకు మూడెకరాల వరకు రైతు భరోసా రైతుల ఖాతాలో జమ చేయ గా మూడు నుంచి ఐదెకరాల మధ్య భూమి కలిగిన వారికి నెలాఖరులోగా రై తుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు మంత్రి వివరించారు. అయితే ఈ సందర్భంగా ప్రభుత్వ గతంలో ప్రకటించిన విధంగా రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ ఇప్పటికే చేశామని పేర్కొన్నారు. మిగతా 2లో...



# మళ్ళీ గ్రామ పాలనా అధికారులు

## రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారులు పోస్టుల మంజూరు

హైదరాబాద్:మార్చి22(జర్నలిస్ట్ వార్త): గ్రామ పరిపాలనను మరింత పటిష్టం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రెవెన్యూ శాఖలో కొత్తగా 10,954 గ్రామ పాలనా అధికారుల పోస్టులు (జిపిఓలను) మంజూరు చేసింది. ఈ మేరకు ఆర్థిక శాఖ ఈ పోస్టులను మంజూరు చేస్తూ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. మాజీ విఆర్ఓలు, మాజీ విఆర్ఏల నుంచి ఆప్షన్లు తీసుకొని వీటి నియామకాలు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన తదుపరి చర్యలు తీసుకోవాలని రెవెన్యూ శాఖను ఆర్థిక శాఖ కోరింది. త్వరలోనే ఈ పోస్టులకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల కానుంది.

ఇటీవల కేబినెట్ భేటీలో ఈ ఉద్యోగాల భర్తీకి ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. గతంలో విఆర్ఓలుగా పనిచేసి ప్రస్తుతం పలు శాఖల్లో ఉన్న 6 వేల మందిని గ్రామపంచాయతీ పాలనా అధికారులుగా నియమించే ఆలోచనలో ప్రభుత్వం



ఉన్నట్లుగా తెలుస్తోంది. అదనంగా మరో 4 వేల పోస్టులకు ప్రభుత్వం దరఖాస్తులను తీసుకోనుంది. ఉగాది తర్వాత 50 వేలకు పైగా పోస్టులకు నోటిఫికేషన్లు ఇవ్వడానికి ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది.

**సిఎం రేవంత్‌కు, రెవెన్యూ మంత్రి పొంగులేటికి కృతజ్ఞతలు: లచ్చిరెడ్డి**

10,954 జిపిఓ పోస్టులను మంజూరు చేసినందుకు సిఎం రేవంత్‌కు, రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి జేఏసి చైర్మన్ వి.లచ్చిరెడ్డి ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రెవెన్యూ జేఏసీ కృషి ఫలితంగానే రాష్ట్రంలో 10,954 గ్రామ పాలన అధికారుల(జీపీఓ) పోస్టులు మంజూరు అయ్యాయని చైర్మన్ వి.లచ్చిరెడ్డి పేర్కొన్నారు. ప్రజా పాలనలో సిఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి రెవెన్యూ వ్యవస్థ బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నారని ఆయన చెప్పారు. క్షేత్రస్థాయిలో ప్రజలకు, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు గ్రామ పాలన అధికారుల వ్యవస్థను అందుబాటులోకి ప్రభుత్వం తెలుస్తుందన్నారు.

# దక్షిణాది రాష్ట్రాలకు పెను ముప్పు

**చెన్నై, మార్చి22(జర్నలిస్ట్ వార్త):**
బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి దక్షిణాది రాష్ట్రాలను అణచివేయాలని చూస్తోందని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఆరోపించారు. కేటాయింపుల నుంచి విపత్తు సాయం దాకా అన్నింటా వివక్ష ఉందని మండిపడ్డారు. తాజాగా డీలిమిటేషన్ పేరుతో దక్షిణాది రాష్ట్రాలను రాజకీయంగా సమాధి చేసేందుకు రెడీ అయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీలిమిటేషన్‌పై చెన్నైలోని ఐటీసీ ఛోళా హొటల్‌లో డీఎంకే పార్టీ ఏర్పాటు చేసిన సదస్సులో దక్షిణాది రాష్ట్రాల సీఎంలతో పాటు ఉత్తరాది నేతలు, వివిధ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ భేటీకి తెలంగాణ నుంచి సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, ఎంపీ మల్లు రవి, బీఆర్ఎస్ నుంచి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, ఎంపీ రవిచంద్ర, మాజీ ఎంపీ వినోద్ కుమార్ హాజరయ్యారు. పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మన్, కేరళ ముఖ్యమంత్రి పినరయ్ విజయన్, కర్నాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తదితరులు వచ్చారు. ఈ సమావేశంలో సీఎం స్టాలిన్ ప్రారంభ ఉపన్యాసం చేస్తూ.. అన్ని వర్గాల ప్రజల పోరాట ఫలితంగా దేశం ఏర్పడిందన్నారు. భారత సమాఖ్యను కాపాడటానికి ఇది ముఖ్యమైన రోజు అని.. ఈ రోజు చరిత్రలో నిలిచిపోతుందన్నారు. డీలిమిటేషన్ సొంత దేశంలో వారిని శక్తిహీనులుగా చేస్తుందన్నారు. మన సంస్కృతి, గుర్తింపు, ప్రగతి, సామాజిక న్యాయం ప్రమాదంలో పడుతుందన్నారు. ఇది సంఖ్యల గురించి కాదు.. ఇది అధికారం గురించి అని పేర్కొన్నారు. మన రాష్ట్రాలకు సంబంధించి ఇతరులు నిర్ణయం తీసుకుంటున్నారని.. అది రాష్ట్ర ప్రజల ఉనికి లేకుండా చేస్తుందని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు మనం ఐక్యంగా ఉన్నామని.. నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణ దక్షిణాది రాష్ట్రాలను తీవ్రంగా దెబ్బతీస్తోందని స్టాలిన్ అన్నారు. ప్రస్తుత జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్నిర్మాణం ఆమోదయోగ్యం కాదన్నారు. దీంతో దక్షిణాది రాష్ట్రాలకు రాజకీయ మనుగడే ఉండదన్నారు. కేంద్రం సూచనలు పాటించి జనాభా నియంత్రణ చేసిన సౌత్ రాష్ట్రాలకు కేంద్రం ఇస్తున్న షాక్ ఇదన్నారు. మంచి మనం చేస్తే.. దానికి మనల్ని కేంద్రం శిక్షించేందుకు పావులను కదుపుతున్నదని అన్నారు.. దీనికి అంగీకరిస్తే ఇక కేంద్రం చెప్పినట్లే మనం అంతా తల ఊపాల్సిందేనని అన్నారు.. దీనిపై అందరి అభిప్రాయాలను తీసుకుని కేంద్రానికి సూచనలు ఇచ్చేందుకే ఈ సమావేశం ఏర్పాటు చేసినట్టు స్టాలిన్ స్పష్టం చేశారు.
నియోజకవర్గ పునర్విభజన న్యాయబద్ధంగా జరిగే వరకూ తమ పోరాటం ఆగదని సీఎం స్టాలిన్ అన్నారు. ప్రస్తుత జనాభా ప్రాతిపదికన నియోజకవర్గ పునర్విభజన జరగకూడదనిచ ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే ఏ చర్యనూ తాము వ్యతిరేకించట్లేదన్నారు. ఇది న్యాయమైన రాజకీయ ప్రాతినిధ్యాన్ని ప్రభావితం చేయకూడదని, ఈ నిరసన నియోజక పునర్విభజనకు వ్యతిరేకంగా కాదన్నారు. న్యాయబద్ధంగా పునర్విభజన జరగాలని స్టాలిన్ చెప్పారు. దీని కోసం రాజకీయ, న్యాయ నిపుణులతో కూడిన కమిటీని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తీర్మానాన్ని ప్రతిపాదించారు. సమావేశానికి హాజరైన ప్రతినిధులు అంతా దీనికి ఆమోదం తెలిపారు. కాగా, ఈ సమావేశంలో తమిళనాడు, ఏపీ, తెలంగాణ, కర్నాటక, కేరళ, పంజాబ్, ఒడిశా రాష్ట్రాలకు సంబంధించిన 14 మంది రాజకీయ నేతలు పాల్గొన్నారు. ఏపీ నుంచి ఒక్క పార్టీ కూడా తమ ప్రతినిధులను పంపలేదు.. అలాగే బెంగాల్ సీఎం మమతా బెనర్జీ కూడా ఈ సమావేశానికి దూరంగా ఉన్నారు.

# నెలాఖరులోగా ఐదెకరాల వరకు రైతు భరోసా

ఆ పైన ఉన్నవాటికి చేయడం లేదని, అది తమ హామీ కాదని మంత్రి స్పష్టం చేశారు.
ఇప్పటివరకు రూ. 2 లక్షలలోపు రుణం ఉన్న 25 లక్షల రైతుల కుటుంబాలకు రూ.20,616 కోట్లు జమ చేశామన్నారు. రుణమాఫీపై మంత్రి చేసిన ప్రకటనను తప్పుపడుతూ బిఆర్ఎస్ సభ్యులు సభ నుంచి వాకౌట్ చేశారు. అంతకు ముందు మంత్రి ప్రకటనతో బిఆర్ఎస్ సభ్యుడు హరీశ్‌రావు మాట్లాడుతూ రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. గతంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రూ.2లక్షలు ఉన్న రుణానికి ఆ పైనున్న వడ్డీని చెల్లించే రైతులకు ఈ పథకాన్ని వర్తిస్తామని ప్రక టించారని మరి వారి సంగతేంటి? అని హరీశ్‌రావు నిలదీశారు. తాము ఎన్నికల్లో హామీ ఇచ్చింది రెండు లక్షల రుణానికి మాత్రమే మాఫీ చేస్తామని చెప్పామని, దానికి కట్టుబడే చేశామన్నారు. ఆ పైనున్న వాటికి చేయడం మా హామీ కాదని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

**అసెంబ్లీ సాక్షిగా రుణమాఫీపై చేతులెత్తేసిన సర్కార్: హరీశ్ రావు**

వ్యవసాయ శాఖ మంత్రి ప్రకటనతో రుణమాఫీ కథ ముగించే కుట్ర చేస్తున్నారని స్పష్టమవుతున్నదని హరీశ్‌రావు విమర్శించారు. రెండు లక్షల పైన రుణం ఉండి మాఫీ కాని రైతుల పరిస్థితి ఏమిటని, నమ్మి ఓటేసిన పాపానికి నయవంచన చేసింది కాంగ్రెస్ సర్కారని ధ్వజమెత్తారు. మంత్రి ప్రకటనకు, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి ఎలాంటి పొంతన లేదని, ఇలాంటి అసంబద్ధ ప్రకటన పట్ల సిఎం రేవంత్ రెడ్డి యావత్ తెలంగాణ రైతులకు క్షమాపణలు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులందరికీ రుణమాఫీ చేసి తీరాలని డిమాండ్ చేశారు.
రైతులను దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని, రేవంత్ రెడ్డి ని ప్రజాక్షేత్రంలో బిఆర్ఎస్ నిలదీస్తూనే ఉంటుంది. అడుగడుగునా ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగడుతూనే ఉంటుంది. రుణమాఫీ హామీ అమలును ప్రణాళిక ప్రకారం అటకెక్కించే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. ఇలా ఉండగా, సభలో శనివారం పశుసంవర్ధక, మత్స్యపరిశ్రమ, కార్మిక మరియు ఉపాధి కల్పన, వ్యవసాయ, మార్కెటింగ్, సహకారం, చేనేత, విద్యా వైద్య, కుటుంబసంక్షేమం, రవాణా, బిసి సంక్షేమం తదితర శాఖలకు చెందిన పద్దులకు సభ ఆమోదం తెలిపింది. అనంతరం సభను సోమవారం ఉదయం 10 గంటలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వాయిదా వేశారు.

# జనాభా ఆధారిత పునర్విభజనను వ్యతిరేకిస్తున్నాం

(మొదటి పేజీ తరువాయి)
డీఎంకే ఆధ్వర్యంలో చెన్నైలో నిర్వహించిన అఖిల పక్ష సమావేశానికి రేవంత్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, అభివృద్ధిలో ముందున్న రాష్ట్రాలకు రాజకీయపరమైన పరిమితులు విఘాతం కలిగిస్తాయని ఆందోళన వ్యక్తం చేశారు.
నియోజకవర్గాల పునర్విభజన రాష్ట్రాల మధ్య రాజకీయ అసమానతకు దారితీస్తుందని రేవంత్ రెడ్డి అభిప్రాయపడ్డారు. పారదర్శకంగా లేని ఈ విధానంపై బీజేపీని నిలువరించాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు. లోక్‌సభ సీట్లను పెంచకుండా రాష్ట్రాల్లో అంతర్గత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టాలని డిమాండ్ చేశారు. గతంలో 1976లో సీట్లను పెంచకుండానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారని గుర్తు చేశారు.
జనాభా ఆధారిత పునర్విభజన ప్రక్రియను దక్షిణాది రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని తెలంగాణ ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే దక్షిణాది రాష్ట్రాల రాజకీయ ప్రాధాన్యం తగ్గుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దక్షిణాదిని ఉత్తరాది రాష్ట్రాలు ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణించే ప్రమాదం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. జనాభా ఆధారంగా నియోజకవర్గాల పునర్విభజనను ఆమోదించవద్దని ఈ సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఉత్తరాది రాష్ట్రాల ఆధిపత్యాన్ని అంగీకరించబోమని ఆయన తేల్చి చెప్పారు.తెలంగాణ వేగవంతమైన ఆర్థికాభివృద్ధిని సాధించిందని, జీఎస్డీపీ, తలసరి ఆదాయంలో వృద్ధిని నమోదు చేసిందని రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణలో సుపరిపాలనతో పాటు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పన్నుల రూపంలో కేంద్రానికి భారీగా చెల్లింపులు చేస్తున్నామని ఆయన వెల్లడించారు. రూపాయి చెల్లిస్తే తెలంగాణకు 42 పైసలు, తమిళనాడుకు 26 పైసలు, కర్ణాటకకు 16 పైసలు, కేరళకు 49 పైసలు మాత్రమే తిరిగి వస్తున్నాయని ఆయన తెలిపారు. అదే బీహార్‌కు రూ.6.06, ఉత్తరప్రదేశ్‌కు రూ.2.03, మధ్యప్రదేశ్‌కు రూ.1.73 మేర తిరిగి వస్తున్నాయని ఆయన వివరించారు.

# నిధుల్లోనూ నష్టపోతాం

**పార్లమెంటు సీట్ల పునర్విభజనతో దక్షిణాదికి అన్ని రకాలుగా నష్టం**
**ఆర్థిక నియంతృత్వం వచ్చే ప్రమాదం**
**దేశంకోసం జనాభాను నియంత్రించాం..**
**జీడీపీకి 36 శాతం వాటా అందిస్తున్నాం**
**అయినా మనల్ని శిక్షిస్తున్నారు..**
**డీలిమిటేషన్ అంటే పుండు మీద కారమే**
**దేశాన్ని వెనుకబాటుకు గురి చేస్తున్న రాష్ట్రాలకు రివార్డు ఇస్తామంటారా?**
**దీన్ని నిలదీయాల్సిందే: కేటీఆర్**



**చెన్నై, మార్చి22(జర్నలిస్ట్ వార్త):**
నియోజకవర్గాల పునర్విభజనతో దక్షిణాదికి పార్లమెంటులో ప్రాతినిధ్యం తగ్గటం మాత్రమే కాదు.. ఆర్థికపరమైన అంశాల పరంగా, నిధుల కేటాయింపుల్లో కూడా తీవ్రమైన నష్టం జరుగుతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. నిధుల కేటాయింపుల్లో కూడా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారి తీసే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దేశ జీడీపీకి 36 శాతం భాగస్వామ్యాన్ని అందిస్తున్న దక్షిణాది రాష్ట్రాలు శిక్షింపబడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పార్లమెంటు నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ చెన్నైలో జరిగిన జేఏసీ సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. దక్షిణాది రాష్ట్రాల పట్ల కేంద్రప్రభుత్వ వివక్ష కొత్తేమీ కాదని, ఇటీవల ఈ వివక్ష, అన్యాయం మరింత పెరిగాయని తెలిపారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్రప్రభుత్వం ప్రారంభించిన బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులన్నీ ఉత్తరాదికే పరిమితమవ్వడం ఇందుకు ఒక ఉదాహరణగా పేర్కొన్నారు. వివక్షను పెంచేలా కేంద్ర ప్రభుత్వం డీలిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకువస్తోందన్నారు. ఇప్పటికే అన్యాయానికి గురైన దక్షిణాది రాష్ట్రాలకు ఇది పుండు మీద కారం రుద్దటమేనన్నారు. 'దేశంలో ఏ రాష్ట్రమూ మరో రాష్ట్రం మీద ఆధిపత్యం చెలాయించే పరిస్థితి ఉండకూడదు. అదే సిసలైన ప్రజాస్వామ్య స్ఫూర్తి. ఇది కేవలం ఉత్తర దక్షిణ రాష్ట్రాల వ్యవహారం కాదు. అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, ప్రాంతాలకు నష్టం చేకూర్చే అంశం. కేవలం జనాభా ఆధారంగా సీట్లు పెరిగితే సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉంది. మనమంతా భారతీయులం. అయితే మనందరికీ ఆయా ప్రాంతాల అస్తిత్వం ఉంది. విభిన్న భాషలు, సాంస్కృతిక అస్తిత్వాలతో కూడిన ఒక సమైక్య దేశమే భారతదేశం అన్న విషయాన్ని మనం మర్చిపోకూడదు' అని కేటీఆర్ తెలిపారు. వెనుకబడిన రాష్ట్రాలకు కేంద్రం నిధులిచ్చే అంశాన్ని తాము వ్యతిరేకించడం లేదని, నిధుల కేటాయింపులో వివక్షను మాత్రమే వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు.
దేశాభివృద్ధి కోసం దక్షిణాది రాష్ట్రాలు జనాభా నియంత్రణను పాటించాయని కేటీఆర్ గుర్తు చేశారు. ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం జనాభా నియంత్రణలో విఫలమయ్యాయని, అటువంటప్పుడు ఇప్పుడు డీలిమిటేషన్‌లో ఆ రాష్ట్రాలకు లబ్ధి చేకూర్చటం ఏ విధంగా సరైందని ప్రశ్నించారు. దేశాన్ని వెనుకబాటుకు గురి చేసిన వారికి రివార్డు ఇవ్వడం లాంటిదే ఇదని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే 2047 నాటికి, భారత్ సూపర్‌పవర్ కావాలంటే.. అభివృద్ధి సాధించిన రాష్ట్రాలను ప్రోత్సహించాలిగానీ శిక్షించటం కాదని హితవు పలికారు. పరిపాలనలో, ఆర్థికాభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు దేశానికే ఆదర్శంగా ఉన్నప్పటికీ, తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై మాట్లాడకుంటే చరిత్ర మనల్ని క్షమించదన్నారు.



# ఒంటరిగానే మళ్లీ అధికారంలోకి

(మొదటి పేజీ తరువాయి)
ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్ల తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటి–కై–నా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతుబంధు, కల్యాణ లక్ష్మి ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు. ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టినా.. తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండం లో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారని వ్యాఖ్యానించారు. పదేళ్ల పాలనలో ఎలాంటి ఇబ్బందులు లేవని.. ఇప్పుడు రాష్ట్రం సమస్యల వలయంలో చిక్కుకుందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది భారాస మాత్రమేనని పేర్కొన్నారు. అందరూ ఒక్కో కేసీఆర్‌ల తయారు కావాలన్నారు. కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని నేతలకు దిశానిర్దేశం చేశారు.

# అమెరికా చట్టాలకు కట్టుబడి ఉండండి

(మొదటి పేజీ తరువాయి)
హమాస్‌తో సంబంధాలు ఉన్నాయన్న అనుమానంతో ఇటీ–వలే భారతీయ పరిశోధకుడు బాదర్ ఖాన్ సూరిపై అమెరికా బహిష్కరణ వేటు– వేసిన విషయం తెలిసిందే. అంతకుముందు మరో విద్యార్థిని రంజని శ్రీనివాసన్‌ను కూడా బహిష్కరించింది. ఈ నేపథ్యంలో భారత్ అప్రమత్తమైంది. ఈ మేరకు అమెరికాలోని భారతీయ విద్యార్థులకు కేంద్రం కీలక సూచనలు చేసింది.
యూఎస్‌లోని భారతీయ విద్యార్థులు అక్కడ ప్రభుత్వ చట్టాలకు కట్టుబడి ఉండాలని సూచించింది. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా అమెరికాలోని భారత ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలను సంప్రదించాలని సూచించింది. ఎంబసీ, కాన్సులేట్ కార్యాలయాలు విద్యార్థులు సాయం అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ తెలిపింది. వీసాలు, వలస విధానాలపై నిర్ణయాలు పూర్తిగా ఆయా దేశాల విచక్షణాధికారానికి సంబంధించినవిగా పేర్కొంది. వాటిని పాటించాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని స్పష్టం చేసింది.

# రాష్ట్రవ్యాప్తంగా దావత్ ఏ ఇఫ్తార్

## రంజాన్‌కు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆదేశం

**హైదరాబాద్,మార్చి22(జర్నలిస్ట్ వార్త):**దావత్ ఏ ఇఫ్తార్ ను రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అధికారులను ఆదేశించారు. శనివారం అసెంబ్లీ సమావేశ మందిరంలో ఇఫ్తార్ విందు, రంజాన్ పండుగ ఏర్పాట్లను ఆయన మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీతో కలిసి సమీక్షించారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహించే ఈ కార్యక్రమాలకు ఎలాంటి నిధుల కొరత లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆహారంలో నాణ్యత, ప్రోటోకాల్, సౌకర్యాల కల్పనలో అధికారులు ఎలాంటి రాజీ పడాల్సిన అవసరం లేదని డిప్యూటీ సీఎం తెలిపారు. ఏర్పాట్లలో అధికారులు ఏమాత్రం అశ్రద్ధ వహించరాదని, చిన్న పొరపాటుకు అవకాశం లేకుండా చూడాలని డిప్యూటీ– సీఎం తెలిపారు. లా అండ్ ఆర్డర్, ఎలక్ట్రిసిటీ–, మంచినీరు వాటి అంశాలు ఇబ్బంది లేకుండా చూసుకోవాలని కోరారు. ఏర్పాట్లలో ఎలాంటి అనుమానాలు, ఇబ్బందులు ఎదురైనా అధికారులు మొహమాట పడకుండా జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ లేదా తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. ఏర్పాట్లకి సంబంధించి రోజువారి సమీక్షను ప్రభుత్వ సలహాదారు, ఏర్పాట్ల కమిటీ– వైస్ చైర్మన్ షబ్బీర్ అలీ రోజువారి సమీక్ష చేస్తారని తెలిపారు.సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రంజాన్ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులకు ఏలాంటి అసౌకర్యం లేకుండా ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, దావత్ ఏ ఇఫ్తార్ కు కూడా ఘనంగా ఏర్పాట్లు– చేస్తామని తెలిపారు. ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి షబ్బీర్ అలీ మాట్లాడుతూ మా ప్రభుత్వం దావత్ ఏ ఇఫ్తార్ ను ఘనంగా నిర్వహిస్తుందని అన్నారు. సమావేశంలో అన్ని విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# హిందీరచయిత వికె శుక్లాకు జ్ఞానపీఠ్

(మొదటి పేజీ తరువాయి)
88 ఏళ్ల శుక్లా కథా రచయిత, కవి, వ్యాసకర్తగా ప్రసిద్ధి చెందారు. ఈ అవార్డును అందుకున్న 12వ హిందీ రచయితగా శుక్లా నిలిచారు. ఈ అవార్డుతో పాటు రూ. 11 లక్షల నగదు బహుమతి, సరస్వతి కాంస్య విగ్రహం, ప్రశంసా పత్రాన్ని ఇస్తారు. ప్రముఖ కథకురాలు, జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రతిభా రే అధ్యక్షతన జరిగిన జ్ఞానపీఠ్ ఎంపిక కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నునంచి ఈ అవార్డు అందుకున్న మొదటి రచయిత వినోద్ కుమార్ శుక్లా. హిందీ సాహిత్యం, సృజనాత్మక, విలక్షణమైన రచనా శైలికి ఆయన చేసిన అత్యుత్తమ కృషికి ఈ గౌరవాన్ని ప్రదానం చేస్తున్నాము' అని కమిటీ– ఓ ప్రకటనలో తెలిపింది. విలక్షణమైన భాషా నిర్మాణం, భావోద్వేగ రచనలకు పేరుగాంచిన శుక్లా 1999లో తన 'దీవార్ మే ఏక్ ఖిర్కీ రహతి థి' పుస్తకానికి సాహిత్య అకాడమీ అవార్డు అందుకున్నారు. 1961లో స్థాపించబడిన జ్ఞానపీఠ్ అవార్డును మొదట మలయాళ కవి జి. శంకర కురుప్‌కు 1965లో 'ఓడక్కుళల్' అనే కవితా సంకలనం కోసం ఇచ్చారు.

# అసెంబ్లీ సాక్షిగా రుణమాఫీ కథను ముగించే కుట్ర

**హైదరాబాద్,మార్చి22(జర్నలిస్ట్ వార్త):**



అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం రుణమాఫీ కథను ముగించే కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. శనివారం ఆయన అసెంబ్లీలో మాట్లాడుతూ... సీఎం రేవంత్‌రెడ్డి మాటలు విని రూ.2 లక్షలకన్నా ఎక్కువున్న రుణాలను రైతులు అప్పులు చేసి మిత్తితో సహా బ్యాంకులకు చెల్లించారని తెలిపారు. అలాగే రూ.2 లక్షలలోపు రుణాలు తమకెప్పుడు మాఫీ అవుతాయా అని రైతులు ఎదురుచూస్తున్నారన్నారు. బ్యాంకులు, అధికారుల చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్నారని చెప్పారు. అయితే రూ.2లక్షలపైన ఉన్న రుణాలను మాఫీ చేయబోమంటూ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అసెంబ్లీలో చేసిన ప్రకటనతో మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టయిందన్నారు. రూ.2లక్షలలోపు, రూ.2లక్షల పైన రుణం ఉండి మాఫీ కాని రైతుల పరిస్థితి ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇలాంటి అసంబద్ధ ప్రకటన పట్ల సీఎం రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు, రైతులకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. రైతులను దారుణంగా మోసం చేసిన కాంగ్రెస్ పార్టీని, రేవంత్‌రెడ్డిని ప్రజాక్షేత్రంలో బీఆర్ఎస్ నిలదీస్తూనే ఉంటుందని చెప్పారు.

# ఆర్టీసీలో ఏం జరుగుతుంది?







- అందుబాటులో ఏర్పాటు చేసిన బస్సులు ఎన్ని?
- ప్రస్తుతం పని చేస్తున్న డ్రైవర్లు, కండక్టర్లు ఎంతమంది?
- రోజువారిగా సగటున వచ్చే లాభాలు ఎంత?
- ప్రయాణికుల కోసం కల్పిస్తున్న సౌకర్యాలు ఏంటి?
- డ్రైవర్లకు పని భారం పెంచుతున్నారని అనుమానాలు
- గతంలో మాదిరిగా ప్రస్తుతం యూనియన్ల ఊసేలేదు
- కార్మికుల తరఫున నిలబడి మాట్లాడేది ఎవరు?
- ఎలాంటి ఆందోళనలు తలెత్తడం లేదంటే ఏంటి సంగతి?
- ఆర్టీసీలో పని చేస్తున్న వారికి సమస్యలే లేవని అర్థమా?
- సమస్యలు ఉన్నా చెప్పుకోలేని విధంగా ఒత్తిడి తీసుకు వస్తున్నారా?
- అసలు సంగతి ఏంటన్న విషయమై అనేక సందేహాలు





**హనుమకొండ/మార్చి22(జర్నలిస్ట్ వార్త):** హనుమకొండ లోని కొత్త బస్టాండ్ ఆవరణంలో వరంగల్ 1, వరంగల్ 2, హనుమకొండ 3 డిపోలకు సంబంధించిన అడ్మినిస్ట్రేషన్ అక్కడి నుంచే జరుగుతుంది. రీజినల్ మేనేజర్ విజయ భాను సారధ్యంలో నిర్వహణ జరుగుతుంది. ఈ సందర్భంగా ఆర్ఎం మాట్లాడుతూ వరంగల్ ఉమ్మడి జిల్లాలోని దాదాపు 9 డిపోలు తమ ఆధీనంలో పనిచేస్తున్నాయని చెప్పారు. అందులో భాగంగా వరంగల్ 1, వరంగల్ 2, హనుమకొండ డిపోతో కలిపి 3 డిపోలలో మొత్తం 360 బస్సులు ఉన్నాయని తెలిపారు. అందులో వరంగల్ 1 లో 120, వరంగల్ 2 లో 100, హనుమకొండ డిపోలో 140 బస్సులు అందుబాటులో ఉన్నాయని అన్నారు. ఇటీవల మరో 200 విద్యుత్ వాహనాలు అందుబాటులోకి వచ్చాయని పేర్కొన్నారు. ప్రయాణికులకు మరింత సులభతరమైన ప్రయాణ సౌకర్యం ఏర్పడిందని చెప్పుకొచ్చారు. విద్యుత్ బస్సులకు చెందిన డ్రైవర్లను ఆ బస్సులకు చెందిన ఓనర్లే నియమిస్తారని తెలిపారు. ఇకపోతే వరంగల్ 1 డిపోలో 495 మంది, వరంగల్ 2 డిపోలో 381, హనుమకొండ 538 మంది మొత్తం 1,414 మంది 3 డిపోలలో డ్రైవర్లు, కండక్టర్, మెకానిక్, ఆర్గనైజర్లుగా పనిచేస్తున్నారు. అందులో 54 మంది లోకల్ బస్సులు నడుపుతూ సర్వీస్ చేస్తున్నారని అన్నారు. మిగతా డ్రైవర్లు ఇతర ఇతర ప్రాంతాలకు సర్వీస్ ఇస్తున్నారని చెప్పారు. మొత్తం 360 బస్సులు ప్రతిరోజు ప్రయాణం చేయగా రోజువారిగా వచ్చే లాభాలు వివరించారు. వరంగల్ 1 డిపో ఆదాయం 30 లక్షలు, వరంగల్ 2 డిపో 34 లక్షలు, హనుమకొండ డిపో 25 లక్షలు ఆదాయం వస్తుందని చెప్పారు. 3 డిపోలలో పనిచేస్తున్న బస్సులు తీసుకువచ్చే ఆదాయం సగటున ఒక్క రోజుకు 89 లక్షల ఆదాయం సమకూరుతుందని వివరించారు. ఇంకా అదనంగా బస్టాండ్ సమీపంలో వివిధ రకాల వ్యాపారాలు ఏర్పడ్డాయి. వాటి నుంచి టెండర్ల ద్వారా వచ్చే ఆదాయం మరింత ఆదాయాన్ని పెంపొందిస్తుందని చెప్పారు. వచ్చే ఆదాయాన్ని బట్టి ప్రయాణికుల సౌకర్యార్థం పనిచేస్తున్నామని తెలిపారు. బస్టాండ్ ఆవరణంలో ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా 70 మందిని ఔట్సోర్సింగ్ ఉద్యోగులను నియమించడం జరిగిందన్నారు. ఏదైనా అనివార్య సంఘటనలు సంభవిస్తే నేరాలను చేదించే దిశగా బస్టాండ్ ఆవరణంలో 26 సీసీ కెమెరాలను అమర్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు తమ సర్వీసులో ఆర్టీసీ డ్రైవర్లపై ప్రయాణికుల నుంచి ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన సందర్భాలు లేవన్నారు. ఒకటి రెండు ఏమైనా వస్తే అది కాస్త ఎక్కువ స్పీడు వెళ్లడం లేదని అక్కడక్కడ ఆరోపించేవారని అన్నారు. ప్రయాణికులకు తెలియని విషయం ఏమిటంటే రోల్ ప్రకారం 80 స్పీడ్ మాత్రమే ప్రతి బస్సు వెళ్లాలి. అంతకుమించి వెళ్లడానికి రూల్స్ ఒప్పుకోవని చెప్పారు. అంతేతప్ప తమ ఆధీనంలో పనిచేసే వారిపై ఇతరత్రా ఫిర్యాదులు తమ వద్దకు ఇప్పటివరకు రాలేదని చెప్పారు. ఆర్టీసీ వ్యవస్థను పెంచి పోషించే ప్రయాణికులకు అన్ని రకాల సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చామని అన్నారు. ఒక్క పారిశుధ్య విషయంలోనే కాస్త అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిడబ్ల్యూఎంసి వారికి చాలాసార్లు విజ్ఞప్తి చేసినప్పటికీ ఫలితం ఉండడం లేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. బస్టాండ్ ఆవరణంలో పారిశుధ్య పరిస్థితులు ప్రయాణికులను కాస్త ఇబ్బంది పెడుతున్నట్లు చెప్పుకొచ్చారు. ఇప్పటికైనా జిడబ్ల్యూఎంసి వారు కాస్త ప్రయాణికులపై కనికరం చూపించి, పరిస్థితి పనులు క్రమం తప్పకుండా నిర్వహించేలా తమ సిబ్బందిని ఆదేశించాలని మరోసారి విజ్ఞప్తి చేస్తున్నారు. వందలాదిమంది ప్రయాణికుల ప్రాణాలను పరిరక్షించి, గమ్యాన్ని చేర్చే దిశగా పనిచేయాల్సిన డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితులు ఎలా ఉంటాయని వివరణ కోరగా వారు మాట్లాడుతూ ఎలాంటి అనారోగ్య పరిస్థితులు ప్రభావితం కాకుండా తమ ఆధీనంలో పనిచేస్తున్న డ్రైవర్లు జాగ్రత్తగా ఉంటారని చెప్పారు. ప్రతి ఒక్కరికి ఎప్పటికప్పుడు మెడికల్ చెకప్ చేస్తూనే ఉంటామని అన్నారు. కాకపోతే చిన్న చిన్న అనారోగ్య సమస్యలు ఉన్నాయని చెప్పాలి. సరైన సమయానికి భోజనం చేయకుండా నిర్లక్ష్యం చేయడం వల్ల కొంతమందికి బీపీ షుగర్ థైరాయిడ్ వంటి సమస్యలు తలెత్తయని చెప్పారు. అవేవీ అంత పెద్ద ప్రమాదకరమైన అనారోగ్య సమస్యలు అయితే కావన్నారు. ఇప్పటివరకు ఆర్టీసీ సిబ్బంది సహకారంతో శక్తివంచన లేకుండా ఆర్టీసీ వ్యవస్థను కాపాడుతూ, రూల్స్ అండ్ రెగ్యులేషన్స్ పాటిస్తూ పనిచేస్తున్నామని వివరించారు.

## ఆర్టీసీ సిబ్బంది తరఫున మాట్లాడేది ఎవరు?

గతంలో ఆర్టీసీ వ్యవస్థలో కార్మికులకు వేతనాలు పెంచాలి, ఉద్యోగ భద్రత కల్పించాలి, పని భారం తగ్గించాలి, ప్రమాదాల్లో చిక్కుకుపోయిన వారిని రక్షించే విధంగా కృషి చేస్తూ అనేక రకాలుగా యూనియన్లు పోరాటం చేసేవి. అలాంటి పోరాటాలు కనిపించిన దాఖలాలు లేకపోయాయి. ఆర్టీసీ సిబ్బందికి ఏదైనా సమస్య తలెత్తిందంటే మేమున్నామంటూ భరోసా కల్పిస్తూ ప్రతి సందర్భం పై స్పందించేవారు. దీంతో ఆర్టీసీ సిబ్బందికి ఊరట లభించేది. అలా భరోసాను కల్పిస్తూ పనిచేసిన యూనియన్లు ప్రస్తుతం కనిపించడం లేదు. గత ప్రభుత్వ పాలనలో ఆర్టీసీ వ్యవస్థను ప్రభుత్వంలో విలీనం చేయాలని పోరాటం చేసిన యూనియన్లు ఆ తర్వాత నుంచి మరి సమస్యపై స్పందించిన దాఖలాలు కనిపించడం లేదు. నిజానికి యూనియన్ వ్యవస్థ ఉందా? లేదా? ఒకవేళ ఆర్టీసీ వ్యవస్థలో పనిచేస్తున్న వారికి ఎలాంటి సమస్యలు లేకుండా, ఇబ్బందులు పడకుండా తమ పనిని తాము స్వతంత్రంగా నిర్వర్తించుకుంటున్నారా? ఒకవేళ చెప్పుకోలేని విధంగా ఆర్టీసీ సిబ్బందికి సమస్యలు ఉన్నా.. ఒత్తిళ్లకు భయపడి చెప్పుకోవడం లేదా? అసలు ఆర్టీసీ వ్యవస్థలో ఏం జరుగుతోందన్న అనేక సందేహాలు తలెత్తుతున్నాయి. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

---

# స్టాలిన్ మీటింగ్‌లో పాల్గొన్న అందరికీ అవినీతి చరిత్ర

### బీజేపీ అధ్యక్షుడి రేసులో నేను లేను : బండిసంజయ్

**హైదరాబాద్‌మార్చి22(జర్నలిస్ట్ వార్త):** స్టాలిన్ మీటింగ్‌లో అందరూ దొంగలేనని కేంద్ర మంత్రి బండిసంజయ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతున్న క్రమంలో 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని వెల్లడించారు. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు. డీలిమిటేషన్ ప్రక్రియ ప్రారంభమే కాలేదని తెలిపారు. తమిళనాడులో డీఎంకే వెయ్యి కోట్ల లిక్కర్ స్కామ్ చేసిందని ఆరోపించారు. కేసీఆర్ పాలనలో రైతులకు పంట నష్ట పరిహారం ఇవ్వలేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ఏర్పడి 15 నెలలు అయినా రైతులను పట్టించుకోవడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు.



# రోడ్డు ప్రమాదంలో టెన్త్ విద్యార్థి మృతి

**హైదరాబాద్‌మార్చి22(జర్నలిస్ట్ వార్త):** పదో తరగతి పరీక్ష రాసి సోదరుడితో వస్తున్న యువతి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందింది. హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి ఫ్లై ఓవర్‌పై జరిగిన రోడ్డు ప్రమాదంలో పదవ తరగతి విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. పదవ తరగతి పరీక్షలు రాసి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. వివరాల్లోకి వెళితే.. టిఎన్‌జివో కాలనీకి చెందిన యువకుడు, తన సోదరిని పదవ తరగతి పరీక్షలు రాసేందుకు పరీక్ష కేంద్రానికి తీసుకువెళ్లాడు. పరీక్ష రాసి తిరిగి వస్తుండగా.. వాళ్లు ప్రయాణిస్తున్న బైక్ అదుపు తప్పి ఆర్టిసి డబుల్ డెక్కర్ బసు కింద పడింది. ఈ ప్రమాదంలో విద్యార్థిని అక్కడికక్కడే మృతి చెందగా.. ఆమె సోదరుడికి గాయాలయ్యాయి. ఘటనస్థలికి చేరుకున్న పోలీసులు యువకుడిని స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



అనుక్షణం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక



## భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో

# ప్రపంచ నీటి దినోత్సవం




**హనుమకొండ/మార్చి22(జర్నలిస్ట్ వార్త):** ప్రపంచ నీటి దినోత్సవాన్ని పురస్కరించుకొని భూగర్భ జల శాఖ ఆధ్వర్యంలో హసనపర్తి మండలం జయగిరి గ్రామ పంచాయతి కార్యాలయ ఆవరణలో రైతులను ఉదేశించి జిల్లా భూగర్భ జల అధికారి శైలశ్రీ మల్లికాదేవి మాట్లాడారు. భూ ఉష్ణోగ్రతలను 1.5 డిగ్రీలకు దగ్గరలో పరిమితం చెయ్యాల్సిన అవసరాన్ని ఐక్యరాజ్యసమితి గుర్తించిన నేపథ్యంలో నీటికి హిమనీనదాలకు గల సంబంధాన్ని, వర్షపు నీటిని సంరక్షించాల్సిన విధానాన్ని, ఇంకుడు గుంతలు, సేద్యపు నీటి కుంటలు నిర్మించి, నీటిని వినియోగించాల్సిన విధానం గురించి, బావులు ఎండిపోయిన యెడల వాటిలోని పూడికను తొలగించి వర్షపు నీరు వృధా పోకుండా భూమిలోకి మళ్ళించాలని, రీచార్డ్ షాఫ్ట్ లను నిర్మించాలని, పంట మార్పిడి విధానాలను అవలంబించాలని, మెట్ట పంటల సాగుకు మొగ్గు చూపాలని, శైలశ్రీ మల్లికా దేవి అన్నారు. ఇక్కడి ప్రాధమికోన్నత పాటశాలలో విద్యార్థినీ విద్యార్థులతో నీటి అవగాహనపై ర్యాలీ, ప్రతిజ్ఞా చేయించటం, విద్యార్థులకు వక్తృత్వ పోటీ నిర్వహించి, నీటి సక్రమ వినియోగం, నిర్వహణపై అవగాహన కల్పించారు. భూగర్భ జలాల మిగులుకు, భవిష్యత్ లో నీటి సంక్షోభం తలెత్తకుండా చేపట్టవలసిన చర్యలపై అవగాహన కల్పిస్తూ, పౌరులందరూ నైతిక బాధ్యత వహిస్తూ, నీటి నిర్వహణను బాధ్యతగా నిర్వహించాలన్నారు. భూతాపం నియంత్రణకు ప్రజల్లో నీటి పొదుపు, పునర్ వినియోగాన్ని ప్రోస్తాహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భూగర్భ జలశాఖ హైడ్రోలో జిస్ట్ శృతి, పర్యవేక్షకులు ధరమ్ సింగ్, పాఠశాల ప్రధాన ఉపాధ్యయులు శ్రీధర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# బోథ్ సమస్యలు పరిష్కరిస్తా

## -కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ఛార్జ్ ఆడె గజేందర్



బోథ్/మార్చి22(జర్నలిస్ట్ వార్త): బోథ్, నియోజకవర్గ కేంద్రం బోథ్ పట్టణంలో నెలకొన్న సమస్యలను ప్రణాళికా బద్ధంగా పరిష్కరిస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్ఛార్జ్ ఆడె గజేందర్ అన్నారు.శనివారం పట్టణానికి వచ్చిన ఆయను స్థానిక విశ్రాంత ఉపాధ్యాయుడు సురేశ్ వైద్య, స్థానిక నాయకులు కలిశారు. ఈ సందర్భంగా 1వ వార్డు యాకుబ్ ఇంటి ముందర శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జిని పనర్నిర్మాణం చేయాలని కోరారు. దీనికి ఆయన సానుకూలంగా స్పందించి, త్వరలోనే ప్రభుత్వ నిధులు కేటాయించి నూతన బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించడానికి కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ ఛైర్మన్ బొడ్డు గంగారెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్లు చట్ల ఉమేశ్, గొర్ల రాజు, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపీటీసీ కుర్మే మహేందర్, నాయకులు అబూద్, షేక్, రెహ్మాన్, రహీమ్, గ్రామస్తులు బ్రహ్మానందం, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ రాజ్ ఏఈ గా గోలి హిమవర్షిణి రెడ్డి

సత్తుపల్లి/మార్చి22(జర్నలిస్టు వార్త):



సత్తుపల్లి పట్టణం కి చెందిన గోలి హిమవర్షినీ రెడ్డి ఇటీవల విడుదలైన టీజీ పిఎస్సీ నిర్వహించిన గ్రూప్-2 పరీక్షలో ఉత్తీర్ణత పొందారు. ఈ సందర్భంగా శనివారం హైద్రాబాద్ లోని ఈ ఎన్ సి కార్యాలయం లో ఆమెకు పంచాయితీ రాజ్ ఏ ఈ గా పోస్టింగ్ ఉత్తర్వులు ఇటీవలి సిఎం రేవంత్ రెడ్డి చేతులమీదుగా అందుకుంది. సత్తుపల్లి కి చెందిన గోలి శ్రీనివాసరెడ్డి - రుషి కుమారి కుమార్తె అయినా హిమవర్షినీ ఇంటర్ లో రాష్ట్ర స్థాయి 10 ర్యాంక్ సాధించాక, తాడేపల్లి గూడెం లో నిట్ లో బిటెక్ పూర్తి చేసింది. కాంపస్ ప్లేస్మెంట్ లో ఉద్యోగం వచ్చినా పట్టుదల తో చదివి ఏ ఈ గా ఎంపికై న ఆమె గ్రూప్ 1సాధించడమే లక్ష్యం అని వెల్లడించారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు అభినందించారు.

## పాత ముగ్దుపురం బస్టాండులో చలివేంద్రం ప్రారంభం




చెన్నారావుపేట/మార్చి22(జర్నలిస్ట్ వార్త):చెన్నారావుపేట మండలం పాత ముగ్దుంపురం గ్రామంలోని వేములపల్లి మొగిలి మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణలో శనివారం చలివేంద్రం ఏర్పాటు చేశారు. వేసవికాలం కావడంతో నర్సంపేట- నెక్కొండ ప్రధాన రహదారిపై రాకపోకలు సాగించే ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి శంషోద్దీన్ మాట్లాడుతూ... ప్రపంచ జల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు, ప్రయాణికులు దీనిని సద్వినియోగ పరుచుకోవాలని, తాగునీటిని వృథా చేయొద్దని శంషోద్దీన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ననుమాస కర్ణాకర్, గ్రామస్తులు ననుమాస వీరస్వామి, మేకల సదానందం, అలువాల శ్రీనివాస్, శంకేసి రంజిత్, కల్వచర్ల సాంబయ్య, సుంకరి రాజు, మేకల రాజు, నాంపల్లి ఐలుమల్లు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలకు విరాళాలు

**గణపురం/మార్చి22 (జర్నలిస్ట్ వార్త):**



గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతా రామచంద్ర స్వామి దేవాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు శనివారం మండల కేంద్రానికి చెందిన మోటపోతుల శివ శంకర్ గౌడ్ మాజీ ( ఎంపీటీసీ) 50 కేజీల బియ్యాన్ని,లత జ్యువలరీ నిర్వహకులు మూర్తి సన్స్ జ్యూవెలరీ నిర్వాహకులు సీతారామ ట్రాన్స్పోర్ట్ నిర్వాహకులు భవాని హోమ్ నీడ్స్ నిర్వాహకులు సోమేశ్వర మెడికల్ స్టోర్ నిర్వాహకులు రామాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకి బియ్యాన్ని రామాలయ కమిటీ అధ్యక్షులు తాళ్లపల్లి గోవర్ధన కి అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## లారీ, ఆటో డీ డ్రైవర్ కు గాయాలు



రాయపర్తి/మార్చి22(జర్నలిస్ట్ వార్త):వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై శ్ హెచ్.పీ గ్యాస్ గోడౌన్ వద్ద శనివారం విజయవాడ నుండి చతిస్ గడ్ కు మక్కల లోడుతో వెళ్తున్న లారీ,వర్ధన్నపేట నుండి రాయపర్తికి వస్తున్న ఆటో ను ఢీకొట్టింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ కు స్వల్ప గాయాలయ్యాయి ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు,స్థానికుల సహాయంతో క్షతగాత్రున్ని హుటాహుటిన హాస్పిటల్ కు తరలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## గిరిజన నిరుద్యోగ యువతీ యువకులకు జాబ్ మేళా

### - ఏటూరునాగారం సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఐ.టి.డి.ఏ

**వరంగల్/మార్చి22(జర్నలిస్ట్ వార్త):** సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ, ఏటూరునాగారం ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులకు సదా అవకాశం. ప్రైవేటు రంగములో ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు తేది 4-4-2025 శుక్రవారం రోజున ఉదయం 10 గంటలకు గిరిజన భవన్, హనుమకొండలో జాబ్ మేళా (ఎంపిక కార్యక్రమము) నిర్వహించడం జరుగుతుందని ఓ ప్రకటనలో పేర్కొన్నారు. విద్యా అర్హతలు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, పి.జి, ఐటిఐ, డిప్లొమా, బి.ఫార్మసి, ఎం.ఫార్మసి, డి.ఫార్మసి, ఏఎన్ఎం, జిఎన్ఎం, యంబిఏ, యంసిఏ, బి.టెక్ చదివి ఉండవలెను. కావున ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ యువతీ, యువకులు తమ యొక్క బయోడేటా, విద్యార్హత జిరాక్స్ ప్రతులతో గిరిజన భవన్లో నిర్వహించనున్న జాబ్ మేళా కార్యక్రమానికి హాజరు కావలసిందిగా చిత్రా మిశ్రా ఐ.ఎ.యస్. ప్రాజెక్టు అధికారి తెలిపారు.

# కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు

## - గోల్డ్ మెడల్ సాధించిన కొండేటి సుప్రియ




వర్ధన్నపేట/మార్చి22(జర్నలిస్ట్ వార్త): కృషి ఉంటే మనుషులు ఋషులౌతారు మహా పురుషులౌతారు అన్న సాహిత్యానికి వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన కొండేటి సుప్రియ బెస్ట్ అవార్డు పొంది నిదర్శనం ఇచ్చారు. చైతన్య డీమ్డ్ యూనివర్సిటీలో ఎం.ఎస్.సి కోర్స్ పట్టుదలతో చదువుకుని ఆమె గోల్డ్ మెడల్ సాధించారు. శనివారం యూనివర్సిటీ ప్రొఫెసర చేతుల మీదుగా ఆమె గోల్డ్ మెడల్ పొందారు. ఆమె పట్టుదలకు కారణం తెలిస్తే ఎవ్వరైనా ఆశ్చర్య పోవలసిందే. పేదరికం అనుభవించిన వారికి జీవితం విలువ సులువుగా అర్థమవుతుంది. ఆర్థిక సమస్యలు మొదలుకొని ప్రతి అడుగు భారంగా పడుతుంది. అలాంటి పరిస్థితులను అధిగమించడం అంటే కేవలం పట్టుదలతో ప్రయత్నిస్తే తప్ప ఏదీ సాధ్యమయ్యే ప్రసక్తి ఉండదు. సుప్రియ నాన్న కొండేటి శ్రీనివాస్ ఒక ఆర్ఎంపి డాక్టర్ క్లినిక్ నడిపిస్తూ తన కుటుంబాన్ని పోషించుకుంటూ కుమార్తెను చదివించారు. ఆ పరిస్థితుల్లో ఆమెకు కనీస సదుపాయాలు లేకపోయినా ఏమాత్రం నిరుత్సాహానికి లోనవ్వకుండా కష్టపడి పట్టుదలతో చదువుకున్నారు. ఆమె కష్టం వృధా కాలేదని చెప్పాలి. ఆమె విద్యను అభ్యసించిన యూనివర్సిటీలో గోల్డ్ మెడల్ సాధించడం వల్ల తమ తల్లిదండ్రులతోపాటు వర్ధన్నపేట పట్టణ కేంద్రానికి చెందిన వారు సుప్రియ పట్టుదలకు అభినందనలు తెలుపుతున్నారు. పేదరిక పరిస్థితులను అధిగమించి, ఉన్నతమైన చదువును అభ్యసించి, ప్రతిభను కనబరిచి ఉత్తీర్ణత సాధించిన సుప్రియ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

## ఉగాది రోజున పామాయిల్ ఫ్యాక్టరీ

# నిర్మాణానికి శంకుస్థాపన...!

### - అభివృద్ధి అంటే ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో గుర్తొచ్చే మొదటి పేరు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు.





**వేంసూరు/మార్చి22(జర్నలిస్ట్ వార్త):** నియోజకవర్గంలో ఇప్పటివరకు పామాయిల్ సాగు సుమారుగా 6 వేల నుండి 7 వేల ఎకరాల వరకు సాగులో ఉంది పామాయిల్ సాగు అధికంగా ఉండటం వల్ల మండల పరిధిలో కల్లూరు గూడెం గ్రామంలో సుమారుగా 42 ఎకరాలలో పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసినదే. పామాయిల్ ఫ్యాక్టరీ కి చేరుకోవడానికి ఆర్ అండ్ బి రోడ్డు నుండి పామాయిల్ ఫ్యాక్టరీ నిర్మించే ప్రదేశం వరకు సుమారుగా 1200 మీటర్ల పొడవు గల రోడ్డు మార్గానికి అవసరమైన భూమీ స్వీకరించి అట్టి భూమిలో డబల్ రోడ్డు నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఉగాది పండుగ రోజు పామాయిల్ ఫ్యాక్టరీ శంకుస్థాపన కు ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వస్తారు అనే సమాచారం. శంకుస్థాపన పనులు ముమ్మరంగా సాగుతున్నాయి అని శనివారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తుమ్మూరు రామిరెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కాసార చంద్రశేఖర్ రెడ్డి,వెల్ది జగన్మోహన్ రావు,పుచ్చకాయల సోమిరెడ్డి పాల్గొన్నారు.

# స్వయం సహాయక సంఘాలు గ్రామ సంఘాలు బలోపేతమవుతేనే

# మండల సమాఖ్య భలోపేతం అవుతుంది.

## -బోథ్ ఏపీఎం మాధవ్



బోథ్/మార్చి 22(జర్నలిస్ట్ వార్త):గ్రామీణ ప్రాంతాలలోని పేదలు నిరుపేదలు కోసం అభివృద్ధి కోసం స్వయం సహాయక సంఘాలు గ్రామ సంఘాలు భలోపేతం అవుతేనే మండల సమాఖ్యలు జిల్లా సమాఖ్యలు బలోపేతంగా తయారవుతాయని బోథ్ ఎపిఎం మాధవ్ అన్నారు. శనివారం బూత్ మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల అధ్యక్షతన మండల సమాఖ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎం మాధవ్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు గ్రామ సంఘాలకు మండల సమాచాలకు జిల్లా సమైక్యలకు ఒక పిల్లర్ లాంటివి అని పిల్లేరులు గట్టిగా ఉంటే ఎంత పెద్ద బిల్డింగ్ అయిన గట్టిగా ఉంటుందని ఉదాహరణగా వివరించారు. క్షేత్రస్థాయిలో చిన్న సంఘాలను గ్రామ సంఘాలను బలోపేతం చేయవలసిన బాధ్యత గ్రామ సంఘాల అధ్యక్షుల గ్రామ సంఘాల వివోఏల పైన ఉందని అన్నారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య సమావేశంలో పెట్టిన అజెండా అంశాల పైన చర్చించాం జరిగింది. ప్రతి నెల సంఘాల పరుపులు సంఘాల పరుపులు సిఐఎఫ్ డీసీబీ స్త్రీ నిధి రికవరీ మొండి బకాయి వసూలు బ్యాంకు లింకేజ్ బ్యాంకు లింకేజీ గ్రామ సంఘాల పనితీరు గ్రామ సంఘాలలో జరుగుతున్న లావాదేవీలు గ్రామ సంఘాలలో జరుగుతున్న లావాదేవీల ఎస్ వి ఈ పి ప్రాజెక్టు చిన్న సంఘాల ఆడిట్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలఆపరేటర్కు స్వయం ఉపాధి కోసం స్వయం ఉపాధి కోసం పథకాల గురించి పైలెట్ ప్రజా ఫిర్యాదు వాని యుడిఐడి నీటి పొదుపు అవశ్యకత జాబ్ మేళా మహిళలు పిల్లల అక్రమ రవాణా తదితర అంశాల పైన గ్రామ సంఘాల ఓబి లకు అవగాహన కల్పించడం జరిగింది. ఎస్ విఈపి ఎపియం గోవికర్ మాధవి మాట్లాడుతూ ఎస్వీఈపి అనేది ఇది కొత్త ప్రాజెక్టు అని ఈ ప్రాజెక్టు యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలకు నైపుణ్యమైన రంగంలో రుణాలు అందించి వారి గొప్పది చూపించడమే ఈ ప్రాజెక్టు యొక్క ఉద్దేశమని బోథ్ బి ఆర్ ఎస్ క్లస్టర్లో బజార్ హాత్నూర్ నేరడిగొండ బోథ్ మండలాల మూడు మండలాలను కలిపి ఒక టిఆర్ఎస్ క్లస్టర్ గా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ముఖ్య కేంద్రంగా . పై మూడు మండలాల బిఆర్సి ముఖ్య కేంద్రం బోథ్ ఉంటుందని ప్రతి మండలం నుంచి ఈబిఆర్ సి సెంటర్లో ప్రతి మండలం నుంచి మండల సమాఖ్య కు సంబంధించిన ఐదుగురు ఓబీలు మొత్తం 15 15 మంది మండల సమైక్య ఓబీలు బిఆర్సి సెంటర్లో సభ్యులుగా ఉంటారని ఆ 15 మంది నుంచి ఒక మండలం నుంచి ఒకరిని ఎన్నుకొని అధ్యక్షులు కార్యదర్శి కోశాధికారిగా నియమించడం జరిగింది అన్నారు. బిఆర్సి సెంటర్ కు రెండు బ్యాంక్ అకౌంట్ తీయడం జరిగిందని ఒక అకౌంట్లో సిఐఎఫ్ మరో అకౌంట్లో ఖర్చులకోసం తీయడం జరిగిందని మండల సమాఖ్యలు అందరికీ వివరించడం జరిగింది. సిబిఐ ఆడిటర్ ఆద్యాల గంగాధర్ మాట్లాడుతూ ప్రతి నెల క్రమం తప్పకుండా చిన్న సంఘాల గ్రామ సంఘాల సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించుకోవాలని ప్రతి చిన్న సంఘం నుంచి గ్రామ సంఘం వరకు ప్రతి సంఘం పంచ సూత్రాలు పాటించే విధంగా సూత్రాలు పాటించే విధంగా సంఘాలు పనిచేయాలని కోరారు. ఇప్పటికీ బోత్ మండలంలో 6 గ్రామ సంఘాలలో పొదుపులు ఎటువంటి లావాదేవీలు జరగడంలేదని. ఆ గ్రామ సంఘాలను నడిపే విధంగా చూడవలసిన బాధ్యత సీసీలు వివోఏలు గ్రామ సంఘాల అధ్యక్షులపై ఉందని అన్నారు. ఏప్రిల్ రెండవ వారంలో ఆడిట్ సీరియల్ నియమించి ప్రతి సంఘానికి ఆడిట్ చేయడం జరుగుతుందని పది లక్షల లోపు లావాదేవీలు జరిగిన సంఘానికి 200 రూపాయలు 10 లక్షల పైన లావాదేవీలు జరిగిన సంఘానికి 300 రూపాయలు సిఆర్పి లకు సంబంధించిన సంఘం రూపాయలు ఇవ్వవలసి ఉంటుందని అన్నారు. అజీవిక రిజిస్ట్రేషన్ లోకస్ డేటా ఎస్ హెచ్ జి కటాఫ్ సీట్ ఎప్పటినుంచి ఎప్పటి వరకు చేయాలి. పై అంశాలను సీసీలకు వివో వేలుకు వచ్చిన సందేహాలని నీవృత్తి చేశారు. అంతకుముందు గ్రామ సంఘాల కార్య నిర్వాహక సభ్యులు అందరు కలిసి ప్రార్థన జెండర్ పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సమావేశంలో ఏపీఎం మాధవ్ ఎస్ వి ఈ పి ఏపిఎం మాధవ్ సిపిఓ ఆడిటర్ అద్యల గంగాధర్. ఎమ్మెస్ ఓబిలు ప్రమీల లక్ష్మి వసంత మండల సమాఖ్య కార్యనిర్వాహక సభ్యులు సీసీలు సంజీవ్ గంగాధర్ లక్ష్మయ్య సుభద్రా శకుంతల విజయలక్ష్మి గంగాధర్ ఆపరేటర్ అశోక్ జ్యోతి వర్మ అకౌంటెంట్ సర్వేశ్వర్ వర్మ ఆఫీస్ బాయ్ పోశెట్టి వివోఏలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ పై దాడి చేసిన గుంజి గురవయ్యపై కెసు నమోదు

### మధిర జైల్ రిమ్యాండ్ కీ తరలింపు



తల్లాడ/మార్చి22(జర్నలిస్ట్ వార్త):మహిళ పై దాడి చేసిన గుంజి గురవయ్యపై కెసు నమోదు చేయగా మధిర జైల్ రిమ్యాండ్ కీ తరలింపు చేసినట్లు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై ఐ కొండల్ రావు శనివారం విలేకరుల షామావేశంలో వివరించారు. మండలం,, బిల్లుపాడు,,గ్రామ నివాసి ద్విచక్ర వాహన మరమ్మత్తుల నిపుణులు నమ్మిన వారి కొంపలు స్వహా చేసిన ఘనుడు నిశ్నాస్తుడూ,బజారు మంగతాయి అనూ ఒంటరి మహిళాపై గత నెలలో బస్ స్టాండ్ ఆవరణలో కత్తితో దాడి చేసి, బెదిరించినందుకుగానూ శనివారం పలు సేక్షన్స్ క్రింద కేసులు నమోదు చేసి,మధిర కోర్టుకు పంపించడం జరిగిందన్నారు.ఈ కేసుపై పూర్తీ వివరాలు తెలియాల్సి వుంది..!

## ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### -అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి



భూపాలపల్లి/మార్చి22(జర్నలిస్ట్ వార్త): ఉపాధి హామీ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి అన్నారు. శనివారం ధర్మారావుపేట గ్రామం లో జరుగుతున్న రోడ్ వర్క్ పనిని అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి , డి ఆర్ డి ఓ నరేష్ ఎంపీడీఓ భాస్కర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ కూలీలకు విలువైన స ూ చ న ల ు , స ల హ ా ల ు అందించారు.కొలతల ప్రకారం పని చేసి 300 రూపాయల వేతనం పొందాలన్నారు. కూలీలు ఎండలో పనిచేయడం వలన వడాదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కూలీలకు ఆర్ ఎస్ పాకెట్స్ పంపిణీ చెశారు. మండలం లో పెద్ద ఎత్తున ఉపాధి పనులు జరగాలని వాటిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవలన్నారు .ఏ పి ఓ రాజు,పంచాయతీ సెక్రటరీ షఫీ, బీఎఫ్ టీ రాజశ్రీ, ఫీల్డ్ అసిస్టెంట్ సుజాత, కూలీలు తదితరులు ఉన్నారు.

# ఎవరికి వారే యమునా తీరు

## -పంచాయతీలలో పేరుకుపోతున్న పారిశుద్ధ్య పనులు.

### అధికారుల అలసత్వమా...! పారిశుద్ధ్య సిబ్బంది కొరతా ..?







**కల్లూరు/మార్చి22(జర్నలిస్ట్ వార్త):** మండలంలోని గ్రామపంచాయతీలలో విధి నిర్వహణలో ఎవరికి వారే యమునా తీరులా కనిపిస్తుంది. ముఖ్యంగా పారిశుద్ధ్య విషయాన్ని కొస్తే కొన్ని గ్రామాల్లో పారిశుద్ధ్య జాడే కనిపించడం లేదు సిబ్బందికి పంచాయతీ అధికారులకి మధ్య సమన్వయ లోపమా లేక పాలకవర్గం లేకపోవడం వలన సరైన చర్యలు తీసుకోకపోవడం వలన పారిశుద్ధ్య లోపాలుకి కారణం. సంబంధిత అధికారులు స్పందించి పారిశుద్ధ్య కార్యక్రమాలపై నిర్లక్ష్యం వీడి గ్రామాల్లో పేరుకుపోయిన చెత్తను స్వీకరించి లక్షల్లో ఖర్చుపెట్టి నిర్మించిన డంపింగ్ యార్డ్ ల కు తరలించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

**గ్రామాల్లో మిషన్ భగీరథ పైపులు లీకులవుతున్న పట్టించుకోని మిషన్ భగీరథ,పంచాయతీ సిబ్బంది అధికారులు.**

ప్రజలకు నల్లాల ద్వారా నీళ్లు రాక చాలామంది ప్రజలు ఇబ్బంది పడుతున్నారు.నీళ్లు అందరికి రాకపోవడానికి కారణం పంచాయతీ నల్లాలకు డైరెక్ట్ హాఫ్ హెచ్ పి మోటర్ కనెక్షన్ ఇచ్చి దాని ద్వారా ఇంటి పై భాగంలో నిర్మించిన వాటర్ టాంకర్లకు నీళు ఎక్కించుకుంటున్నారు అని అలా చేయడం వలన కొంతమంది ప్రజలకు నీరు సరిగా అందకపోవడం జరుగుతుందని పంచాయతీ అధికారులకి పలుదపాలుగా విన్నవించుకున్న అట్టి మోటర్లు పెట్టిన వారిపై ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం లేదు అని నీళ్ల చివరి బజార్లు వరకు సరిగా అందకపోవడం వల్ల ఈ ఎండాకాలం సీజన్ లో గ్రామస్తులు ఇబ్బంది పడుతున్నారు.కాబట్టి పంచాయతీ పంచాయతీ అధికారులు స్పందించి నల్లాలకు మోటర్ కనెక్షన్లు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని అట్టి మోటర్ కనెక్షన్ లను పంచాయతీ అధికారులు గుర్తించి వాటిని తొలిగించాలని నీళ్ల కోసం ఇబ్బంది పడుతున్న ప్రజలు కోరుకుంటున్నారు.

## సరస్వతీ పుష్కరాల ఏర్పాట్లు ప్రతిపాదనలు సమర్పించాలి

### - జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




భూపాలపల్లి/మార్చి22(జర్నలిస్ట్ వార్త):సరస్వతీ పుష్కరాల ఏర్పాట్లు గురించి ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.శనివారం ఐడిఓసి కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో ఇరిగేషన్, పంచాయతీ రాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, విద్యుత్, దేవాదాయ, పర్యాటక ఇంజినీరింగ్ అధికారులు పాల్గొన్నారు. గతంలో శాశ్వత పనులకు అంచనాలు అందచేసారని, కానీ కొన్ని తాత్కాలిక పనులు చేపట్టాల్సి ఉన్నందున ప్రతిపాదనలు అందచేయాలని తెలిపారు.

పుష్కరాల్లో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు సమర్థవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పుష్కరాలలో చేసిన ఏర్పాట్లు సమాచారం భక్తులకు ఉపయోగపడేలా మొబైల్ యాప్ తయారు చేయు అంశాలను పరిశీలించారు. మొబైల్ యాప్ లో సమగ్ర సమాచారం ఉండాలని సూచించారు. టెంట్ సిటీ ఏర్పాటు చేయాలని తెలిపారు. ప్రధాన కూడళ్లలో తాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని ఆర్ డబ్ల్యూఎస్ అధికారు సూచించారు.

స్వచ్ఛతపై ప్రత్యేక దృష్టి సారించేందుకు జోన్లుగా వారిగా విభజించి, ప్రత్యేక పారిశుద్ధ్య సిబ్బందిని నియమించాలని డిపిఓకు సూచించారు. ప్రవేశ మార్గాలు, రోడ్లు మరమ్మతులు, మెరుగుదల పనులను వేగంగా పూర్తి చేయాలన్నారు.

విద్యుత్ సరఫరా నిరంతరం అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేయాలని అవసరమైన మేరకు ట్రాన్స్ఫార్మర్స్ ఏర్పాటుతో పాటు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు, మార్పు పనులను చేపట్టాలని విద్యుత్ అధికారులకు సూచించారు.

పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలు మరింతగా పెంచాలని, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. పనులు నిర్దేశిత సమయంలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. అదనపు సిబ్బందిని ఏర్పాటుతో పాటు పనుల్లో వేగం పెంచాలని స్పష్టం చేశారు. గోదావరిలో చలువ పందిళ్లు వేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. పార్కింగ్ స్థలాలు వద్ద మరుగుదొడ్లు, మంచినీరు, విద్యుత్ సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రచారానికి తయారు గోడ పత్రికల్లో భక్తులు పుష్కర సమాచారం తెలుసుకోవడానికి అనువుగా క్యూ ఆర్ కోడ్ ముద్రించాలని సూచించారు.

ఈ సమావేశంలో జిల్లా అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, ఇరిగేషన్, పంచాయతి రాజ్, విద్యుత్, ఇరిగేషన్, దేవాదాయ, పంచాయతి రాజ్, ప్రణాళిక, ఆర్టీసీ, పర్యాటక, పోలిస్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం ని సద్వినియోగం చేసుకోవాలి



భూపాలపల్లి/మార్చి22(జర్నలిస్ట్ వార్త): ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం ని సద్వినియోగం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్(స్థానిక సంస్థలు) ఎల్ విజయలక్ష్మి అన్నారు.గణపురం మండలం చేల్పూరు గ్రామపంచాయతీ లో శనివారం ఎల్‌ఆర్‌ఎస్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అద్భుతమైన అవకాశాన్ని కల్పించిందని ఎల్‌ఆర్‌ఎస్ కట్టే ఫీజుపై 25% రాయితీని ప్రకటించింది అన్నారు. ప్రజలందరూ ఎల్‌ఆర్‌ఎస్ కట్టి తమ భూములను క్రమబద్ధీకరించుకోవాలని ఆమె కోరారు. ఎవరికైనా ఏమైనా సందేహాలు ఉంటే వెంటనే గ్రామపంచాయతీ, మున్సిపాలిటీ సంప్రదించాలన్నారు. ఎల్ ఆర్‌ఎస్ కట్టడం వల్ల భవిష్యత్తులో బిల్డింగ్ పర్మిషన్లు సులభంగా తీసుకోవచ్చు అన్నారు. మార్చి 31 వరకు మాత్రమే 25% రాయితీ అవకాశం ఉందని కావున ప్రజలందరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ నరేష్, ఎంపీడీవో భాస్కర్, టీపిఓ సునీల్, పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బీసీల కు 42 శాతం రిజర్వేషన్లు పెంపుపై హర్షం




**కల్లూరు/మార్చి22(జర్నలిస్ట్ వార్త):**తెలంగాణా ప్రభుత్వం బీసీల కు 42 శాతం రిజర్వేషన్లు పెంపుపై శనివారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి జిల్లా, మండల బీసీ సంఘాల నాయకులు.కృతజ్ఞతలు తెలిపారు. మండల వ్యవసాయం మార్కెట్ యార్డ్ లో ఏర్పాటు చేసిన సన్నాహక సభలో విద్యా ఉద్యోగ,, స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంపుపై కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ పట్టణం, మండలం బీసీ సంఘాల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రం పటానికి పుష్పభిషేకం చేసారు ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ కుమార్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్, కల్లూరు మార్కెట్ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరిలు హాజరైనారు.ఈ కార్యక్రమం లో కల్లూరు మండలం కాంగ్రెస్ నాయకులు ఆళ్లకుంట నరసింహారావు, లింగనబోయిన పుల్లారావు,లక్కినేని కృష్ణా,ఏనుగు సత్యం బాబు, మట్టా రామకృష్ణ,పసుపు లేటి శ్రీనివాస్ రావు, మండల బీసీ సంఘ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీటిని సంరక్షిద్దాం కరువును తరిమికొడదాం






రాయపర్తి/మార్చి22(జర్నలిస్ట్ వార్త): నీటిని సంరక్షించి కరువును తరిమికొట్టాలని జిల్లా జియాలాజిస్ట్ బైరి రవి,భూగర్భ శాఖ జిల్లా అధికారి మెరుగు శ్రీనివాస్ అన్నారు. శనివారం మండలంలోని ఊకల్ గ్రామంలో ప్రపంచ నీటి దినోత్సవ పురస్కరించుకొని, వరంగల్ జిల్లా భూగర్భ శాఖ మార్పు సొసైటీ ఆధ్వర్యంలో నీటిని సంరక్షిద్దాం కరువు తరిమికొడదాం అనే నినాదంతో ర్యాలీని నిర్వహించారు.వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోజురోజుకు భూగర్భ జలాలు అడుగంటి పోతున్నాయని భూగర్భ జలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.భవిష్యత్ తరాలకు మనం ఇచ్చే గొప్ప వరం నీరేనన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవడం ద్వారా ఎక్కువ విస్తీర్ణం సాగు చేసుకోవచ్చన్నారు. రైతులు అధునాతన పద్ధతులను పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. పంట మార్పిడి చేసుకుని అధిక లాభాలు పొందాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి మనస్విని,మార్పు సొసైటీ వరంగల్ జిల్లా కో-ఆర్డినేటర్ పోరెల్ల విప్లవ్, అడిషనల్ కో-ఆర్డినేటర్ లు గాదేపాక శ్రీనివాస్, తోడేటి అంజనేయులు, రాయపర్తి సొసైటీ చైర్మన్ రామచంద్రారెడ్డి, హైడ్రాలజిస్ట్ సర్దార్ గురుదేవ్ సింగ్, క్లస్టర్ ఏఈవోలు క్రాంతి, సాయి, సామాజిక కార్యకర్తలు పోలేపాక బిక్షపతి, చిన్నపాక రాంబాబు, గ్రామ రైతులు, గొల్లపల్లి సదా శ్రీనివాస్, లెక్కల నారాయణరెడ్డి, సుభాష్ రెడ్డి, మూడుకే యాకయ్య, బూడిద రవి, పోలేపాక శ్రీను, కందుకూరి రాములు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ



**రాయపర్తి/మార్చి22(జర్నలిస్ట్ వార్త):** రాయపర్తి మండల కేంద్రానికి చెందిన కసరబోయిన సాయమ్మ, కసరబోయిన కొమురయ్య ఇటీవల అనారోగ్యంతో మరణించగా శనివారం మృతుల చిత్రపటాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాళ్లు అర్పించి, బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు రంగు కుమార్ గౌడ్, పూస మధు, బందేల బాలరాజు, గారే నర్సయ్య, ఐత రాంచందర్,ముద్రబోయిన సుధాకర్,చందు రాము యాదవ్, చెడుపాక కుమార్,ఎండీ యూసఫ్,గుడ్ల గురునాధం,ఎండీ అక్బర్,యాదగిరి,చందు సతీష్,ఉబ్బనీ సింహాద్రి, పిరని జంపి,పిరని రాజు తదితరులు పాల్గొన్నారు.

## ట్రేడ్ లైసెన్సు రెన్యువల్ పేరు తో ఘరానా మోసం....

### అజ్ఞాన వ్యక్తుల ఫోన్ కాల్స్ కి స్పందించవద్దు




సత్తుపల్లి/మార్చి22(జర్నలిస్ట్ వార్త): ట్రేడ్ లైసెన్సు రెన్యువల్ పేరు తో ఘరానా మోసం చేసిన సంఘటన సత్తుపల్లి మున్సిపల్ కేంద్రంలో చోటు చేసుకోంది, షాపు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ కాలేదు. తక్షణమే డబ్బులు కట్టకపోతే పెనాల్టీ పడుతుంది అంటూ అజ్ఞాత వ్యక్తి మూడు సెల్ ఫోన్ నెంబర్లతో ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలోని కొందరు వ్యాపారులను బురిడీ కొట్టించాడు. తాను మున్సిపల్ కమిషనర్ ని అంటూ మాట్లాడాడు లైసెన్స్ రెన్యువల్ చేయించుకోవాలంటూ రూ.. వేలలో భారీ వసూళ్లకు పాల్పడ్డాడు. ఈ విషయమై చర్యలు తీసుకోనున్నట్లు కమిషనర్ నరసింహ శనివారం తెలిపారు. వార్డ్ఆఫీసర్ గానీ,కార్యాలయానికి గానీ వచ్చి ట్రేడ్ రెన్యువల్ చేసి రశీదు పొందాలి అన్నారు. అజ్ఞాన వ్యక్తుల ఫోన్ కాల్స్ కి స్పందించవద్దని వ్యాపారులకు సూచించారు.

# ప్రజలకు సుస్థిరమైన పాలన సంకీర్ణ ప్రభుత్వాల ద్వారానే సాధ్యం

## రాజనీతి శాస్త్ర విభాగపు జాతీయ సెమినార్ ముగింపు కార్యక్రమంలో కె.యు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి










హనుమకొండ/మార్చి22(జర్నలిస్ట్ వార్త): సమాజ సమిష్టి ప్రయోజనాలే ధ్యేయంగా, ప్రజలకు సుస్థిరమైన పాలన అందించడంలో సంకీర్ణ ప్రభుత్వాలు కీలకమని కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి అన్నారు. రాజనీతి శాస్త్ర విభాగపు ఆద్వర్యంలో జాతీయ సదస్సు కాకతీయ యూనివర్సిటీ క్యాంపస్ లో రెండు రోజుల పాటు నిర్వహించారు. శనివారం జాతీయ సెమినార్ ముగింపు కార్యక్రమం రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కేయూ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.ప్రతాపరెడ్డి మాట్లాడుతూ నేటి రాజకీయాలను శాస్త్రీయ దృక్పథంతో నిరంతరం అధ్యయనం చేయాల్సిన బాధ్యత రాజనీతి శాస్త్ర విభాగం పోషించాలని కోరారు. సంకీర్ణ రాజకీయాలు, ప్రభుత్వాలు బహుళ వర్గాల ప్రజల ఐక్యతకు ప్రతీకయే కాకుండా ప్రజలకు జవాబుదారీగా వ్యవహరిస్తాయని తెలిపారు.ఓయూ సోషల్ సైన్స్ మాజీ డీన్, రిటైర్డ్ ప్రొఫెసర్ కే.శ్రీనివాసులు జాతీయ సెమినార్ ముగింపులో కీలక ఉపన్యాసం చేస్తూ, ఏక పార్టీ ప్రభుత్వంలో పాలన అధికారం కేంద్రీకరించబడుతుందని అన్నారు. సంకీర్ణ ప్రభుత్వంలో పాలన అధికారం వికేంద్రీకరించబడుతుందని చెప్పారు. దీంతో శాసన, న్యాయ, కార్యనిర్వాహణ శాఖల అధికారాలకు రక్షణ ఉంటుందని తెలిపారు. ఏక కేంద్ర ప్రభుత్వల పాలనలో సిబిఐ, ఈడి, ఎలక్షన్ కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధ సంస్థలు కీలు బొమ్మలుగా మారే ప్రమాదం ఉందన్నారు. దేశంలో సంపద కొద్ది మంది పెట్టుబడిదారుల వద్ద కేంద్రీకరించబడిందని అన్నారు. అధికార వికేంద్రీకరణ అయినట్లు సంపద ప్రజల మధ్య వికేంద్రీకరణ కావాలన్నారు. లేకపోతే ఆర్థిక అసమానతలు పెరిగిపోయి, భారతీయ సమాజం కూడా ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయే ప్రమాదం ఉందన్నారు.జాతీయ, ప్రాంతీయ రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు వారిని ఆత్మగౌరవంతో నిలబడి అభివృద్ధి వైపు తీసుకువెళ్లే విధంగా ఉండాలన్నారు. కానీ వారిని శక్తిహీనులుగా మార్చే విధంగా ఉండొద్దన్నారు. ప్రస్తుత రాజకీయ వ్యవస్థలో పార్టీల మధ్య ఆరోగ్యకరమైన విమర్శ, ప్రతి విమర్శలు ఉండాలి కానీ అన్ పార్లమెంటరీ పదాలు ఉపయోగించడం ప్రజాస్వామ్యానికి తీవ్రమైన నష్టకరమన్నారు. ఈ ముగింపు కార్యక్రమంలో ప్రత్యేక అతిథి కేయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, కే.యు, యు.జి.సి కోఆర్డినేటర్ ప్రొఫెసర్ పి. మల్లికార్జున రెడ్డి, మద్రాస్ యూనివర్సిటీ ప్రొఫెసర్ సి. లక్ష్మణ్ పాల్గొని ప్రసంగించారు. ఉదయం జరిగిన సెషన్ లో వివిధ యూనివర్సిటీలకు సంబంధించిన ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు పరిశోధన పత్రాలను సమర్పించారు. అనంతరం ఈ కార్యక్రమంలో భాగంగా ప్రోగ్రాం ఆర్గనైజేషన్ విభాగాన్ని ప్రొఫెసర్లు అభినందించారు. రాజనీతి శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ సంకినేని వెంకటయ్య ఓల్డ్ స్టూడెంట్స్ సహకారంతో ఇటీవల సెమినార్ హాల్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. జరిగిన జాతీయ సదస్సులో భాగంగా వివిధ యూనివర్సిటీల నుంచి వచ్చిన ప్రొఫెసర్లు సెమినార్ హాల్ వీక్షించి, రాజనీతి శాస్త్ర విభాగాన్ని అభివృద్ధి చేస్తున్న డాక్టర్ సంకినేని వెంకటయ్యని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజనీతి శాస్త్ర విభాగం బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డాక్టర్ గడ్డం కృష్ణయ్య, కేయూ రిటైర్డ్ ప్రొఫెసర్ జి. వీరన్న నాయక్, డాక్టర్ హరిప్రసాద్, అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ , డాక్టర్ నాగరాజు, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ లలిత కుమారి, డాక్టర్ సంజీవ్, డాక్టర్ విజయ్, డాక్టర్ సునీల్ ,డాక్టర్ భాగ్యమ్మ, రీసెర్చ్ స్కాలర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులను ఖండించండి

### -అరెస్టుల తో ప్రశ్నించే గొంతులను ఆపలేరు

### -బి ఆర్ టీ యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు



**నర్సంపేట/మార్చి22(జర్నలిస్ట్ వార్త):** 73 షెడ్యూల్ లలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ అల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో చేలో హైదరాబాద్ పిలుపు ఇవ్వడం జరిగింది. శనివారం ఉదయాన్నే పోలీసులు ఇండ్లల్లోకి వచ్చి బి ఆర్ టీ యు జిల్లా అధ్యక్షుడు గోనె యువరాజు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి అనంతగిరి రవి ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గుంపెల్లి మునీశ్వర్. అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తీసుకరావడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో హక్కుల కోసం శాంతియుతంగా నిరసన కార్యక్రమాలు తెలియజేస్తుంటే ప్రభుత్వం పోలీస్ వాళ్ళని ఉపయోగించి అక్రమ అరెస్టులు చేయడం దారుణమని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు అమలుకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని వాటి అమలుకు కార్మికులు ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక నిర్బంధాన్ని ప్రయోగించి కార్మిక ఉద్యమాలను అణిచివేయాలని చూడడం రాష్ట్ర ప్రభుత్వ అవివేకమని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు కార్మిక వర్గ పోరాటాలను అణిచివేస్తే ఏమి జరిగిందో గుర్తెరిగి పాలన చేయాలని హితువు పలికారు ఎన్ని ఉద్యమాలను అణిచివేయాలని ప్రభుత్వం చూస్తే అంత వ్యతిరేకత ప్రజల్లో వస్తదని అన్నారు.

# నీరు వృధా చేస్తే మిగిలేది కన్నీరే.

### - జలం లేకుంటే లేదు జీవనం.-విశ్వశాంతి లో జల దినోత్సవం







**సత్తుపల్లి/మార్చి22(జర్నలిస్ట్ వార్త):** నీటిని వృధా చేస్తే చివరకు మిగిలేది కన్నీరేనని విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు అన్నారు. అంతర్జాతీయ జల దినోత్సవం పురస్కరించుకొని శనివారం విశ్వశాంతి విద్యాలయంలో విద్యార్థులకు నీటి పొదుపు ఆవశ్యకతపై అవగాహన కల్పించారు. జలం మన బలం,జలం మన గళం , జలం మనకు ప్రాణాధారం,జలం లేకుంటే లేదు జీవనాధారం, నీటి వృధాను అరికడదాం,జీవకోటి మనుగడకు చేయూతనిద్దాం,అంటూ విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.నీళ్లు కన్నీళ్ళ రూపంలో చూడకుండా ఉండాలంటే నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు . ప్రపంచ వ్యాప్తంగా సుమారు 200 కోట్ల మందికి శుభ్రమైన తాగునీరుఅందడం లేదన్నారు. అపరిశుభ్రమైన నీటి వినియోగం కారణంగా టైఫాయిడ్ తదితర ఆరోగ్య సమస్యలు వస్తున్నాయి. నానాటికి భూగర్భ జలాలు తరిగిపోతున్నాయి. దీనిని దృష్టిలో ఉంచుకొని నీరు వినియోగంపై ప్రజలకు అవగాహన కొరకు 1992 నుంచి ప్రతి సంవత్సరం మార్చి 22న అంతర్జాతీయ జల దినోత్సవం నిర్వహించటం జరుగుతుందన్నారు.

# విప్పలమడక లో అంబరాన్ని అంటిన వర్గీకరణ విజయోత్సవ సంబరాలు



వైరా/మార్చి22(జర్నలిస్ట్ వార్త): వైరా మండలం విప్పలమడక గ్రామంలో ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణ విజయోత్సవ సంబరాలు ఏం ఆర్ పీ ఎస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో శనివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించి, బాణసంచా కాల్చి , నృత్యాలు చేశారు, అనంతరం మిఠాయిలు తినిపించు కొని ఆనందం వ్యక్తం చేసారుఈ కార్యక్రమంలో గ్రామ యువత , మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# హ్యూమన్ రైట్స్ సొసైటీ అధ్యక్షునిగా ఆదూరి బాబురావు



**తల్లాడ/మార్చి22(జర్నలిస్ట్ వార్త):** తల్లాడ మండలం, కలకొడిమ గ్రామంలో బహుజన అభ్యుదయ సేవా సమితి కి అనుబంధ సంస్థ హ్యూమన్ రైట్స్ సొసైటీ లో తల్లాడ మండల అధ్యక్షులుగాశనివారం కలకొడిమ గ్రామానికి చెందిన ఆదూరి బాబురావు (మిమిక్రీ బాబు)ని నియమించి గుర్తింపు కార్డు అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు ఆదూరి ఆనందం మరియు కో ఫౌండర్ మాట్లాడుతూ సమాజ సేవ చేయాలనే తపన కొంతమందికి మాత్రమే ఉంటుందని, దానికోసం కొంత సమయాన్ని త్యాగం చేయవలసి ఉంటుందని అన్నారు. బాబురావు ఏ పని చేసినా అంకితభావంతో చేస్తాడని ఇటువంటి యువకులు ముందుకు వచ్చి భారత రాజ్యాంగం కల్పించిన మానవ హక్కులను గ్రామ గ్రామాన ప్రచారం చేయాలని కోరారు. స్వచ్ఛందంగా హ్యూమన్ రైట్స్ సొసైటీ లో పనిచేయడానికి వచ్చిన బాబురావు ని వ్యవస్థాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదూరి సుధాకర్ పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి అండగా నిలిచిన బాల్యమిత్రులు



ధర్మసాగర్/మార్చి22 (జర్నలిస్ట్ వార్త): రోడ్డు ప్రమాదంలో మరణించిన మిత్రుని కుటుంబానికి అండగా నిలబడిన బాల్యమిత్రులు హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం పెద్ద పెండ్యాల గ్రామ వాస్తవ్యుడు రాపోలు శ్రీనివాస్ ఈనెల 13న బట్టుపల్లి మూడు చింతల దగ్గర జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించినారు వారి భార్య తీవ్రమైన గాయాలతో చికిత్స పొందుతున్నారు ఈ విషయం తెలుసుకున్న 1995 సంవత్సరం 10వ తరగతి బ్యాచ్ అందరూ కలుసుకుని వారి కుటుంబానికి ఆర్థిక సహాయం కింద వారి కుమార్తెలకు శనివారం 51,000 ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబానికి అండగా నిలబడినారు అదే విధంగా బాల్య మిత్రులందరికీ చేదోడువాదోడు ఉండాలని నిర్ణయించుకున్నారు ఈ విషయాన్ని తెలుసుకున్న గ్రామంలో ఉన్న నాయకులు సంతోషం వ్యక్తపరిచారుఈ కార్యక్రమంలో అన్నపూర్ణ తూటి సమ్మిరెడ్డి సాంబరాజు యాదవ్ నాగరాజు బాల్య మిత్రులు తదితరులు హాజరైనారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



పర్వతగిరి/మార్చి22(జర్నలిస్ట్ వార్త): మండలంలోని పలు గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధిత కుటుంబాలకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు జాటోతు శ్రీనివాస్ నాయక్ పంపిణీ చేశారు. శనివారం బాధిత కుటుంబాల ఇంటికి వెళ్లి వారికి చెక్కులు అందించారు. ఎమ్మెల్యే నాగరాజ్ కృషితో మండలంలో ఇప్పటివరకు 174 మంది లబ్దిదారులకు రూ.59 లక్షల రూపాయల పైచిలుకు చెక్కులను లబ్ధిదారులకు అందించామని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. మా ప్రాంత శాసనసభ్యుడు నిరంతరం పేద బడుగు బాలహీన వర్గాల కోసం కష్టపడుతున్నాడని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. అదేవిధంగా 20 మందికి ఎల్ఓసి కాపీలు సుమారు రూ.30 లక్షల పైచిలుక రూపాయలను మా పర్వతగిరి మండలానికి అందించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో ప్రజా సంక్షేమం ప్రజల వద్దకే సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రజా ప్రభుత్వ లక్ష్యమని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో విద్య వైద్యానికే పెద్ద పిట వేస్తున్నామని అని శ్రీనివాస్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంకపాక గ్రామ శాఖ అధ్యక్షులు పాషా, చౌటపల్లి సొసైటీ వైస్ చైర్మన్ మధుసూదన్ రావు, బూత్ కన్వీనర్ గంధం సంపత్, లింగయ్య, రావూరు మోథ్యా తండా గ్రామ శాఖ అధ్యక్షులు రమేష్, రవి వాంగోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

అక్షరం ప్రజల పక్షం RNI NO: TELTEL/2023/87607
జర్నలిస్ట్ వార్త
తెలుగు దిన పత్రిక
ఆదివారం 23 మార్చి 2025





# నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలు

## ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వినియోగించుకోవాలి -జోనల్ ఆఫీసర్ స్వరూప రాణి

## పర్వతగిరి గురుకుల పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

పర్వతగిరి/మార్చి22(జర్నలిస్ట్ వార్త):ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా తెలంగాణ ప్రభుత్వం సర్కారు బడులు, గురుకులాల్లో ఉచితంగా విద్యాబోధన అందిస్తున్నదని జోనల్ ఆఫీసర్ స్వరూప రాణి అన్నారు. పర్వతగిరి గురుకుల పాఠశాలలో వార్షికోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. గురుకుల పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ అపర్ణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అనివల్ డే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జోనల్ ఆఫీసర్ స్వరూప రాణి, పర్వతగిరి మండల ఎంఈఓ లింగారెడ్డి , పేరెంట్స్ కమిటీ చైర్మన్ ఇల్లందుల రాణి, పేరెంట్ కమిటీ వైస్ చైర్మన్ కుమారస్వామి లు హాజరై ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కళాప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ అంశాల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం జోనల్ ఆఫీసర్ స్వరూప రాణి, పర్వతగిరి ఏం ఈ ఓ మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి సమాజ నిర్మాతలన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యంతో విద్యనభ్యసిస్తేనే అనుకున్నది సాధిస్తారని సూచించారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, అవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. తల్లిదండ్రులు కన్న కలలను సాకారం చేయాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే మంచి మార్కులు వస్తాయని సూచించారు. ఈ సందర్భంగా జోనల్ ఆఫీసర్ స్వరూప రాణి , విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రిన్సిపల్ అపర్ణ నాయకత్వాన్ని, టీచింగ్ స్టాఫ్ కృషిని ప్రశంసించారు.

### పర్వతగిరి గురుకులంలో వైభవంగా వార్షికోత్సవం

పర్వతగిరి మండలంలోని పీఎం శ్రీ టీజీస్వర్



జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ అపర్ణ మాట్లాడుతూ కళాశాలలో వార్షికోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థులు తమ సృజనాత్మకతను, ప్రతిభను ప్రదర్శిస్తూ ఈ వేడుకను మరింత ఉజ్వలంగా మార్చారని తెలిపారు. పర్వతగిరి బీట్స్, స్వయంగా రూపొందించిన సంగీత ప్రదర్శన

విద్యార్థులు స్వయంగా రాసిన పాటలను, తమకు అందుబాటులో ఉన్న సాధనాలతో స్వరపరిచిన బీట్స్" ప్రదర్శన అందరినీ అబ్బురపరిచిందని వివరించారు. మిలే సుర్ మేరా తుమ్హారా" – ఏకత్వ సందేశంతో నృత్య ప్రదర్శన

భిన్నత్వంలో ఏకత్వాన్ని ప్రతిబింబిస్తూ, భారతదేశ సంప్రదాయ వైవిధ్యాన్ని ప్రతినిధిస్తూ విద్యార్థులు "మిలే సుర్ మేరా తుమ్హారా" పాటకు విశేషంగా నృత్య ప్రదర్శనలు చేయడం మరింత శాంతిషని కలుగజేశాయన్నారు. ప్రతీ రాష్ట్రపు ప్రత్యేకతలు, వేషధారణలతో చేసిన ఈ నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకుందని తెలిపారు. ఏక్ భారత్ – శ్రేష్ఠ భారత్ సందర్భంగా హర్యానా రాష్ట్ర జీవన విధానం, భాష, ఆహారపు అలవాట్లు, వేషధారణ, ప్రముఖ ప్రదేశాలు వంటి విశేషాలను హర్యానా థీమ్ బోర్డ్ ద్వారా పెదర్శనలు చేయడం జరిగిందని పేర్కొన్నారు. భారతదేశ పటంలో విద్యార్థుల వినూత్న ఆవిష్కరణ

దాదాపు 25 అడుగుల పొడవు ఉన్న భారతదేశ పటాన్ని రూపొందించి, ప్రతి రాష్ట్రాన్ని అందులో వివరించడంతోపాటు, ప్రత్యేకతలను తెలియజేస్తూ విద్యార్థులు అద్భుతమైన విజ్ఞానప్రదర్శన ఇచ్చారన్నారు. విజేతలకు బహుమతుల ప్రదానం

విద్యార్థులు రూపొందించిన ఉత్తమ ప్రాజెక్టుల ప్రదర్శన అలోంగసైడ్ పలు పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం జరిగిందన్నారు.

విద్యార్థులు హర్యానా నృత్య ప్రదర్శన, కరాటే కలా ప్రదర్శన, యోగాసనాలు, పిరమిడ్ శిల్పాలు వంటి వినూత్న కార్యక్రమాలతో ఆహ్వానితులను అలరించేయని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వాతి, జోనష్ణ, తదితర స్టాఫ్, ఉపాధ్యాయులు, సిబంది పేరెంట్స్ కమిటీ సభ్యులు మల్లి కార్జున్, గోపాల్, యాకన్నా, స్వప్న, శ్రీ విద్యా, రాజు,బిర్రు కరుణాకర్,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.








## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

పర్వతగిరి/మార్చి22(జర్నలిస్ట్ వార్త) మండలకేంద్రంలోని సబ్ స్టేషన్ లో పలు మరమ్మతుల నిమిత్తం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగనున్నట్టు విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. ఆదివారం ఉదయం తొమ్మిది గంటల నుంచి మధ్యాహ్నం ఒకటిన్నర వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోదారులు సహకరించాలని వారు సూచించారు.

## వర్షపు నీటిని ఒడిసిపట్టాలి



పర్వతగిరి/మార్చి22(జర్నలిస్ట్ వార్త): వర్షపు నీటిని ఒడిసిపట్టాలని ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, తహసీల్దార్ వెంకటస్వామి అన్నారు. శనివారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణ, తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో వర్షపు నీటిని భూమిలో ఇంకడానికి రూఫ్ టాప్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్ నిర్మాణానికి ముగ్గు పోశారు. వర్షపు నీటిని ఒడిసి పడితేనే మానవ మనుగడ సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో పాక శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, ఏపీవో సుశీల్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాదిత కుటుంబాలకు చేయూత



పర్వతగిరి/మార్చి22(జర్నలిస్ట్ వార్త): మండలంలోని ఏనుగల్లు గ్రామానికి చెందిన ఇరువురు ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాలకు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు బియ్యం అందించి చేయూత అందించారు. గ్రామానికి చెందిన ఎర్రల్ల బుచ్చిరాం, పంతంగి ఉప్పలయ్యలు మృతి చెందగా రెండు కుటుంబాలకు 50 కేజీల చొప్పున బియ్యం అందజేశారు. జిల్లా కాంగ్రెస్ నాయకురాలు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు మాసాని సుధాకర్,మాసాని భాస్కర్, అక్కల అనిల్, ఉడుతల సంతోష్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వాయర్ పట్ల అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే

**శుక్రవారం 'జర్నలిస్టు వార్త' దినపత్రికలో నీటి నిల్వ పై**
**'నాడు కళకళ నేడు వెల వేల' అనే శీర్షికన ప్రచురితమైన వార్త కథనం**



**పర్వతగిరి/మార్చి22(జర్నలిస్ట్ వార్త):** మండల కేంద్రంలోని రిజర్వాయర్ నీటి నిలువలేక అద్వానంగా తయారయిందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన పాపాలను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం మోస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు అన్నారు. శనివారం ఈ మేరకు రిజర్వాయర్ పై అసెంబ్లీలో ప్రస్తావించారు. రిజర్వాయర్ కింద సుమారు 2000 నుంచి 3000 ఎకరాల వరకు ఆయకట్టు ఉందని నీటిని నిల్వ చేయకపోవడంతో వృధాగా మారుతుందని అన్నారు. సుమారు రూ.80 లక్షలు నిధులను మరమ్మతులకు వెచ్చించారని, ఇంకా మరమ్మత్తులు పూర్తి కాలేదని అన్నారు. దీనిపై విజిలెన్స్ విచారణ కోరినట్లు తెలిపారు. అసెంబ్లీ ద్వారా సంబంధిత మంత్రి కలుగజేసుకొని మరమ్మతులను పూర్తి చేయించి, నీటి నిల్వ చేసేలా చర్యలు తీసుకోవాలని స్పీకర్ దృష్టికి, సభ దృష్టికి తీసుకెళ్లారు. కాగా ఈ విషయమై శుక్రవారం 'జర్నలిస్టు వార్త' దినపత్రికలో నీటి నిల్వ పై 'నాడు కళకళ నేడు వెల వేల' అనే వార్త కథనం ప్రచురితమైన సంగతి పాఠకులకు తెలిసిందే.



## నాడు కళ కళ.. నేడు వెలవెల

### - పూర్తిగా అడుగంటుతున్న పర్వతగిరి రిజర్వాయర్




**పర్వతగిరి/మార్చి 21( జర్నలిస్టు వార్త)** పర్వతగిరి మండల కేంద్రంలోని రిజర్వాయర్లో నీటి నిలువ లేకపోవడంతో బోసిపోయి కనిపిస్తుంది. గత ఏడాది జూలై నెలలో నిండుగా నీళ్లు ఉండటంతో మత్తడికి చేరువగా వచ్చాయి. ప్రస్తుతం నీటి నిలువలు లేక అడుగంటి పోయాయి. రిజర్వాయర్ కు చిన్న పాటి రిపేర్లు ఉండడంతో వాటిని పూర్తిచేసి నీటిని నింపాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. నాడు కళకళ లాడిన రిజర్వాయర్ నేడు వెలవెలబోతూ కనిపిస్తుండడానికి ఆశ్చర్యం లేకపోయింది.

### క్షయ వ్యాధి లక్షణములు, జాగ్రత్తలపై

# ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

కాజీపేట/మార్చి22(జర్నలిస్ట్ వార్త): ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా కాజీపేట్ లోని డీజిల్ లోకో షెడ్ లో శనివారం క్షయ వ్యాధి అవగాహన సదస్సు నిర్వహించారు. లోకో షెడ్ లో పని చేస్తున్న దాదాపు 400 మంది సిబ్బంది ఈ సదస్సుకు హాజరు అయ్యారు. ఈ సదస్సులో టిబి నియంత్రణ అధికారి డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ టిబి రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఇందు కోసం ప్రతి ఒక్కరు క్షయ వ్యాధిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు. ఎవరికైనా 2 వారాలకు మించి దగ్గు, జ్వరం రావడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం లాంటి లక్షణాలు ఉంటే దగ్గర్లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి, పట్టణ ఆరోగ్య కేంద్రానికి వెళ్ళి, తెమడ పరీక్ష చేయించుకోవాలని చెప్పారు. ఒకవేళ వ్యాధి నిర్ధారణ జరిగితే ఉచితంగా మందులు ఇవ్వడంతో పాటు




నిక్షయ్ పోషణ యోజన ద్వారా మంచి పోషకాహారం తీసుకోవడానికి, పోషణార్థం ప్రతినెల 1000 రూపాయలు చొప్పున 6 నెలలు వారి యొక్క బ్యాంకు ఖాతాలోనే నేరుగా జమ చేయడం జరుగుతుందన్నారు. ఎలాంటి అశ్రద్ధ చేయకుండా మందులు వాడినట్లైతే పూర్తిగా నయం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే వైద్య అధికారి డాక్టర్ ధీరజ్ కుమార్, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి వివిధ అంశాలపై



అవగాహన కలిగించారు. ఈ సదస్సులో సీనియర్ డీఎంఈ డీజిల్ లోకో షెడ్ ఎన్ వి వెంకట కుమార్, డాక్టర్ ధీరజ్ కుమార్, సోమిడి వైద్య అధికారి డాక్టర్ అనిత, జిల్లా మాస్ మీడియా అధికారి వి. అశోక్ రెడ్డి, జిల్లా క్షయ వ్యాధి సమన్వయ అధికారి సుష్మ, టీబి కోఆర్డినేటర్ పి కిరణ్ కుమార్, డీపీపీఎం డి. నగేష్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ టీ. విజయ్, టీబి. హేచ్ విలు సునీత, అంజమ్మ, సిఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## రసాయన శాస్త్రంలో డాక్టర్ పట్టా సాధించిన బడితపురం వినిత

### - అభినందనలు తెలిపిన ల్యాబర్తి గ్రామ ప్రజలు



వర్ధన్నపేట/మార్చి22(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ల్యాబర్తి గ్రామానికి చెందిన బడితపురం పద్మ ఉపేందర్ దంపతుల కుమార్తె వినిత రసాయన శాస్త్రంలో డాక్టర్ పట్టా సాధించారు. శనివారం ఆమె తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం చిన్నతనం నుండే చదువుపై మక్కువ పెంచుకుంది. జఫర్గడ్ ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 10వ తరగతి వరకు చదువుకుంది. పదిలో అత్యుత్తమ మార్కులు సాధించడంతో హన్మకొండ ఎస్సార్ కాలేజీలో ఇంటర్ చదవడానికి ఫ్రీ సీట్ వచ్చింది. అందులోనూ ప్రతిభ కనబరచడంతో స్వల్ప ఫీజుతో చైతన్య యూనివర్సిటీలో డిగ్రీ చదవడానికి అవకాశం లభించింది. చదువులో ఉన్నతంగా



రాణించాలనే సంకల్పంతో డిగ్రీ పూర్తి చేసి, అందులోనే రసాయన శాస్త్ర విభాగంలో సింథసిస్ అండ్ బయోలాజికల్ ఎవాల్యుయేషన్ ఆఫ్ సమ్ నావల్ పైరాజోల్, తాలజైన్ అండ్ క్వినోక్సిలిన్ డెరివేటివ్స్ అండ్ దెయిర్ మాలిక్యూలర్ డాకింగ్ స్టడీస్ అనే అంశంపై ప్రొఫెసర్ బి. శ్రీనివాస్ పర్యవేక్షణలో పరిశోధన చేసింది. తీసుకున్న అంశంపై పరిశోధన విజయవంతంగా పూర్తి చేయడంతో శనివారం హైదరాబాద్ లోని చైతన్య యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎన్ఐపిఈఆర్ గౌహతి డైరెక్టర్, పీ హెచ్ డి ఎఫ్ఆర్ఇఎస్ లండన్ డాక్టర్ యుఎస్ఎన్ మూర్తి, టూరిజం, షుగర్, లేబర్, ఎంప్లాయిమెంట్ మాజీమంత్రి ఈ పెద్దిరెడ్డి చేతుల మీదుగా వినిత పీ హెచ్ డి డాక్టర్ పట్టా తీసుకున్నారు. దీంతో యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ పురుషోత్తమ్ రెడ్డి, చీఫ్ అడ్మనిస్ట్రేటర్ ఆఫీసర్ డాక్టర్ సాత్విక రెడ్డి, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు వినితకు అభినందనలు తెలిపారు.

## ప్రతీ పిల్లవాడు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను ను ఉపయోగించుకోవాలి



బోథ్/మార్చి22(జర్నలిస్ట్ వార్త):ప్రతీ పిల్లవాడు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను ను ఉపయోగించుకోవాలని చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ అన్నారు. శనివారం బోథ్ మండల కేంద్రంలో నాగభూషణం హై స్కూల్ లో చైల్డ్ హెల్ప్ లైన్ 1098 పై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సతీష్ మాట్లాడుతూ పిల్లలు చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సేవలను వినియోగించుకోవాలని వారి హక్కులకు ఎటువంటి భంగం కలిగిన ఈ 1098 నెంబర్ కి కాల్ చేసి వాటి సేవలు వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త జక్కుల వెంకటేష్ మాట్లాడుతూ ఈ పిల్లందరూ సామాజిక అంశాల పట్ల అవగాహన పెంచుకొని పిల్లలు జాగరూకతతో ఉండాలని ప్రతీ ఒక్కరూ బాగా చదివి మంచి పేరు తెచ్చుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిషోర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## అన్నారం తైబజార్ వేలం ఖరారు



పర్వతగిరి/మార్చి22(జర్నలిస్ట్ వార్త): మండలంలోని అన్నారం షరీఫ్ తైబజార్ వేలం పాట ఖరారైనట్లు మండల పంచాయతీ అధికారి, అన్నారం షరీఫ్ గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి పాక శ్రీనివాస్ తెలిపారు. శనివారం అన్నారం షరీఫ్ గ్రామ పంచాయతీ ఆవరణలో నిర్వహించిన తైబజార్ బహిరంగ వేలం పాటలో ఐదుగురు సభ్యులు పాల్గొని వేలం పాట పాడగా, అన్నారం షరీఫ్ గ్రామానికి చెందిన షేక్ సమ్రీన్ సాలెహా అత్యధికంగా రూ.37 లక్షల 65 వేలకు పాట పాడి టెండర్ దక్కించుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ వెంకటస్వామి, పంచాయతీ కార్యదర్శి మోహిన్, బిల్ కలెక్టర్ గుండా యాకయ్య, సిబ్బంది రాంచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## వికసిత భారత్ రాష్ట్ర స్థాయి పోటీలకు సత్తుపల్లి విద్యార్థినీ సిరి



సత్తుపల్లి/మార్చి22(జర్నలిస్ట్ వార్త): వికసిత భారత్ యూత్ పార్లమెంట్ 2025 రాష్ట్ర స్థాయి పోటీలకు సత్తుపల్లి జె వి ఆర్ ప్రభుత్వ కాలేజీ లో ద్వితీయ సంవత్సరం విద్యార్థినీ దాసరి సిరి ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డా. ఎన్ గోపి శనివారం తెలిపారు. కళాశాల తో పాటు మండల, జిల్లా స్థాయి లో వికసిత భారత్ అంశం మీద ఒక నిమిషం వీడియో అప్లోడ్ చేసే పోటీ లోప్రతిభ కనబరచి రాష్ట్ర స్థాయి కి ఎంపికైందన్నారు. ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపకులు, విద్యార్థులు సిరి కి అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యేకు రైతులు, నాయకుల కృతజ్ఞతలు

పర్వతగిరి/మార్చి22(జర్నలిస్ట్ వార్త): మండల కేంద్రంలోని రిజర్వాయర్ నీటి నిలువలేక రైతులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజుకు ఆయకట్టు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు శనివారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వం నుంచి రిజర్వాయర్ మరమ్మతుల పేరిట పనులను కొనసాగిస్తున్నారే తప్ప పూర్తి చేయలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వాయర్ పై దృష్టి సారించి ఇప్పటికే ఎమ్మెల్యే రిజర్వాయర్ ను సందర్శించారని అన్నారు. ఈ విషయమై శనివారం అసెంబ్లీలో ప్రస్తావించడంతో రిజర్వాయర్ మరమ్మతులు పూర్తి చేసుకుని త్వరలో నీటి నిలువ జరుగుతుందని ఆయకట్టు రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్ రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్ నాయక్, నాయకులు రామచందర్, సుధాకర్, గంగాధర్ రావు, సురేందర్రావు తదితరులు ఉన్నారు.

## జాతీయ రహదారుల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య



హనుమకొండ/మార్చి22(జర్నలిస్ట్ వార్త): సిద్దిపేట, ఎల్కతుర్తి జాతీయ రహదారి 765 డీజీ పరిధిలో జిల్లాకు సంబంధించి నిర్మాణంలో ఉన్న రహదారి పనులను త్వరగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సిద్దిపేట- ఎల్కతుర్తి మార్గంలో జాతీయ రహదారి నిర్మాణ పనులపై జాతీయ రహదారుల శాఖ అధికారులతో పాటు సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట- ఎల్కతుర్తి వరకు 63.64 కిలోమీటర్ల జాతీయ రహదారి నిర్మాణ ప్రాజెక్టు ఉండగా, హనుమకొండ జిల్లా పరిధిలో ఉన్న 17.5 కిలోమీటర్లలో ఇప్పటివరకు 16.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణం పూర్తయిందని జాతీయ రహదారుల శాఖ అధికారులు కలెక్టర్ కు తెలియజేశారు. ఎల్కతుర్తి, ముల్కనూర్ పరిధిలో ఒక్క కిలోమీటర్ దూరం వరకు జాతీయ రహదారి నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని అధికారులు వివరించారు. జిల్లా పరిధిలో ఉన్న ఈ జాతీయ రహదారి నిర్మాణ పనులు మొత్తం మే నాటికి పూర్తవుతాయని అధికారులు తెలుపగా ఏప్రిల్ 30 నాటికి పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. రహదారి వెంట ఇరువైపులా మొక్కలను నాటడంతో పాటు విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు ఏవైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జాతీయ రహదారుల శాఖ డీఈఈ మనోహర్, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, తహశీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీఓ విజయ్ కుమార్, విద్యుత్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను పూర్తి చేయండి

### - అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ/మార్చి22(జర్నలిస్ట్ వార్త): హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను ఏప్రిల్ 14వ, తేదీ నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కుడా వైస్ ఛైర్మెన్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీఓ రాథోడ్ రమేష్ లతో కలిసి ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిపై కుడా, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జంక్షన్ చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయడం, పచ్చదనం కోసం లాన్, మొక్కలు నాటడం, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం, డ్రైనేజ్ నిర్మాణం, తదితర పనులు నాణ్యతగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, తహశీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలలో పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలి



హనుమకొండ/మార్చి22(జర్నలిస్ట్ వార్త): అంగన్వాడీ కేంద్రాలలో పెండింగ్ లో ఉన్న పనులను త్వరగా పూర్తయ్యేలా అధికారులు చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అంగన్వాడీ కేంద్రాల భవనాలలో తాగునీరు, విద్యుత్, టాయిలెట్స్, మరమ్మతు పనుల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా లోని అంగన్వాడీ కేంద్రాలలో ఇప్పటి వరకూ చేపట్టిన అభివృద్ధి, ఇతర వసతుల కల్పనకు సంబంధించిన పనుల పురోగతి, పనులను పూర్తి చేసేందుకు తీసుకుంటున్న చర్యల గురించి సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలలో ఇప్పటి వరకూ జరిగిన అభివృద్ధి పనులపై డాక్యుమెంట్ చేయాలని ముగ్గురు సీడీపీఓలను కలెక్టర్ ఆదేశించారు. పురోగతిలో ఉన్న పనులను వేగవంతం చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో ఆలస్యం చేయకుండా పెండింగ్ పనులను త్వరగా పూర్తిచేయాలని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలలో మరమ్మతులు, కనీస సౌకర్యాల కల్పనకు ప్రతిపాదనలు అందజేస్తే నిధులు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, వివిధ శాఖల అధికారులు, సీడీపీఓలు తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ వాత్సల్య పథకానికి అర్హుల జాబితా సిద్ధం చేయాలి

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**హనుమకొండ/మార్చి22(జర్నలిస్ట్ వార్త):** మిషన్ వాత్సల్య పథకానికి అర్హులైన వారి జాబితాను సిద్ధం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో మిషన్ వాత్సల్య పథకం అర్హుల ఎంపికపై జిల్లాస్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ జిల్లాలో రెండు వందల పదహారు మంది లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు కలెక్టర్ కు తెలియజేశారు. జిల్లాలో మిషన్ వాత్సల్య పథకానికి 7 కేటగిరీలలో ఎంపికచేసామని, ఎంపిక ప్రక్రియ గ్రామ స్థాయిలో అంగన్వాడీ టీచర్లు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు, ప్రాజెక్ట్ స్థాయిలో ఐసిడిఎస్ సిడిపివో సూక్ష్మ పరిశీలన, సామాజిక దర్యాప్తు నివేదిక అనంతరం నివేదికను, సంబంధిత అర్హులను బాలల సంక్షేమ సమితి ముందు ప్రవేశపెట్టి, జిల్లా స్థాయి స్పాన్సర్షిప్ కమిటీ ఆమోదించగా అర్హులను ఎంపిక చేశామని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ మిషన్ వాత్సల్య పథకానికి వచ్చిన దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారిని గుర్తించి ఈ పథకానికి ఎంపిక చేయాలన్నారు. ఎంపిక చేసే జాబితాలో తల్లితండ్రులు లేని బాలబాలికలకు, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న తల్లిదండ్రులు, తల్లి లేదా తండ్రి ఇరువురు వదిలేయగా సంరక్షకుల వద్ద ఆశ్రయం పొందుతున్న వారికి,వితంతు మహిళలు, రక్షణ సంరక్షణ విద్యా వైద్య పోషకాహార అవసరతలు ఉన్న బాల బాలికలను గుర్తించి అర్హులుగా ఎంపిక చేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ అధికారి జయంతి, బాలల సంక్షేమ సమితి చైర్ పర్సన్ అన్నమనేని అనిల్ చందర్ రావు, సీడీపీఓలు ఎం విశ్వజ, కె స్వాతి, స్వరూప, బాల రక్షా భవన్ కో ఆర్డినేటర్ సిహెచ్ అవంతి, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ ఇన్చార్జి ఆఫీసర్ ఎస్ ప్రవీణ్ కుమార్, ఎఫ్ఎంఎంఎస్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎర్ర శ్రీకాంత్, ప్రొటెక్షన్ ఆఫీసర్ ఎం మౌనిక, శిశు గృహ ఇన్చార్జి మేనేజర్ ఏ. మాధవి, సోషల్ వర్కర్లు ఎం. శ్రీనివాసులు, జి సునీత, ఎస్ చైతన్య, ఓఆర్డబ్ల్యూ పి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.